


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 107 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 27 | డిసెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-



### భారత ఆర్థిక సంస్కర్త

# మన్మోహన్ సింగ్ అస్తమయం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆయన గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ కన్నుమూశారు. మన్మోహన్ సింగ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ.. ఆయన కుటుంబసభ్యులకు ఫోన్ చేసి మాట్లాడారు. మరోవైపు, వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఎయిమ్స్‌కు వెళ్లారు. బెల్గావిలో సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీకి హుటాహుటిన బయల్దేరారు. శుక్రవారం నాటి అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఢిల్లీ ఎయిమ్స్‌కు భారీ ఎత్తున కాంగ్రెస్ నేతలు చేరుకుంటున్నారు. ఆస్పత్రి వద్ద పెద్ద మొత్తంలో బలగాలు మోహరించాయి. తొలుత భారత ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్.. ఆ తర్వాత పదేళ్లపాటు ప్రధానిగా సేలందించారు. దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ప్రధానమంత్రుల్లో ఒకరిగా మన్మోహన్ సింగ్ నిలిచారు. 1932, సెప్టెంబర్ 26, మన్మోహన్ సింగ్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. కేంబ్రిడ్జ్ నుంచి పీజీ పట్టా పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో తొలిసారి మన్మోహన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఐదుసార్లు అసోం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1991-96 వరకు అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు మన్మోహన్ సింగ్. తొలి సిక్కు ఆర్థికమంత్రిగా ఆయన రికార్డుల్లోకెక్కారు. భారత ఆర్థిక ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ ఘనత వహించారు.ఇక, 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో భారత ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ సేవలందించారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ చట్టం అమల్లోకి వచ్చాయి. 2024లో ఆయన రాజ్యసభ సభ్యుడిగా

మిగతా 2



### కొత్తబడ్జెట్‌లో ఏపీకి కేంద్రం

# భారీ సాయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

కరెక్టుగా ఆరు నెలల కాలం గడచింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. ఏపీ అన్ని విధాలుగా ఇబ్బందులలో ఉంది. కరెక్టుగా ఆరు నెలల కాలం గడచింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. ఇక ఢిల్లీ వెళ్ళేముందు ఏపీలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న తనకే ఏపీ ఆర్థిక పరిస్థితి ఏమిటో అసలు అర్థం కావడం లేదు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళ పాలన విధ్వంశంగా సాగింది. దానిని భర్తీ చేసేందుకు గాడిన పెట్టేందుకు ఎంత ప్రయత్నం చేస్తున్నా ఇక్కా ఏదీ గాడిన పడడం లేదు అని కూడా అన్నారు. ఏపీలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇక

మిగతా 2

# కూటమి కోటకు బీటలు!

### ఆప్ వర్సెస్ కాంగ్రెస్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కేంద్రంలో ఇండియా కూటమికి బీటలు వారుతున్నది. ఒక్కో పార్టీ నుంచి మెల్ల మెల్లగా కూటమి నుంచి తప్పుకుంటు న్నాయి. అంతేకాకుండా.. కూటమికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ వైఖరిపై పార్టీలు నిరసనగళం వినిపిస్తున్నాయి. సొంత కాంగ్రెస్ పార్టీ

మిగతా 2

### విరాళాల్లో బీజేపీ తర్వాత

# బీఆర్ఎస్ పార్టీదే స్థానం!




**హైదరాబాద్ విశ్వంవాయిస్ న్యూస్**

రాజమౌళి దర్శకత్వంలో నిర్మించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ప్రపంచవ్యాప్తంగా రికార్డు సృష్టించింది. అన్ని భాషల్లోనూ రికార్డు స్థాయిలో కలెక్షన్లు రాబట్టింది. అయితే.. ఈ సినిమా కలెక్షన్లు మొత్తంగా చూస్తే రూ.1,236 కోట్లు మాత్రమే. కానీ..

మిగతా 2



# వైసీపీలో జమిలి నిర్ణయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

కేంద్రంలోని రెండు కూటముల్లో దేనికి మద్దతు ఇవ్వాలన్న విషయంపై వైసీపీ యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయింది. దీంతో సహజంగానే పార్టీపై దాడులు ప్రారంభమయ్యాయి. నాయకులు తిరోగమనం పట్టారు. ఈ పరిణామాలతో పాటు.. నాయకులకు ఎదురవు తున్న ఇబ్బందులు కూడా పార్టీని కోలుకోలేకుండా చేశాయి. దీంతో కేంద్రం నుంచి సహకారం కోరుకున్నారు. దీర్ఘకాలంగా కేంద్రంలోని బీజేపీతో అప్రకటిత స్నేహం చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి దీంతో తమపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్రం స్పందిస్తుందని భావించారు. కానీ

మిగతా 2

# సీఎంతో సినీ ప్రముఖుల భేటీ

**ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉందని.. సినీ ఇండస్ట్రీ, గవర్నమెంట్ కలిసి పని చేయాలని ప్రధానంగా సూచించారు సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ విశ్వంవాయిస్ న్యూస్** : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ మీటింగ్ జరిగింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అక్కినేని నాగార్జున, వెంకటేష్, రాఘవేంద్ర రావు, సురేష్ బాబు, అల్లు అరవింద్ సహా సుమారు 50 మంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

మిగతా 2



# నాగబాబు, పల్లాకు చాన్స్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడు నెలలు పూర్తికావస్తోంది. ప్రభుత్వం లక్ష్యాల మేరకు చకచకా పనులు చేసుకుంటూ పోతోంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం తన జట్టు పనితీరుపై ఓ కన్నేసి ఉంచారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరు తప్పు చేసినా, నిర్లక్ష్యంగా ఉన్నా ముఖం మీదే చెప్పేస్తున్నారు. సరిగా పనిచేయకపోతే ప్రత్యామ్నాయం చూసుకుంటానని ప్రమాణ స్వీకారం రోజే హెచ్చరికలు చేశారు. కానీ, కొందరు మంత్రులు సీఎం స్పీడ్ ను అందుకోలేకపోతున్నారు. దీంతో ఇటీవల మంత్రుల పనితీరుపై మార్కులిచ్చిన సీఎం.. కొందరిని పక్కపెట్టే విషయమై సంకేతాలిచ్చారని

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## కనీస 'మద్దతు' అవసరం

మాటల్లో ఊరేగించి, చేతల్లో ఉరి బిగించే మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. దరిమిలా దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాయమొక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లను జోడించింది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధర (సి2 ం 50 శాతం)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బడ్జెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు



ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## అస్తమయం

పదవీ విరమణ చేశారు. పద్మవిభూషణ్ సహా అనేక అవార్డులు, పురస్కారాలను మన్మోహన్ అందుకున్నారు. మన్మోహన్ సింగ్ ప్రజా సేవా జీవితంలో పొందిన అనేక పురస్కారాలు, గౌరవాలు ఉన్నాయి. అందులో ప్రముఖమైనవి భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్ (1987), జవహర్లాల్ నెహ్రూ జయంతి శతాబ్ది పురస్కారం (1995), ఆసియా మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993–1994), యూరో మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993), యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ ఆడమ్ స్మిత్ ప్రైజ్ (1956), సెంట్రల్ లండన్ లోని సెంట్ జాన్ కాలేజ్ ద్వారా ప్రదర్శనలో ప్రఖ్యాతి చెందిన రైట్ ప్రైజ్ (1955) ఉన్నాయి. అలాగే, పలు దేశాలు అత్యున్నత పురస్కారాలు కూడా అందుకున్నారు మన్మోహన్ సింగ్.

**దేశం విశిష్ట నాయకుడిని కోల్పోయింది: మన్మోహన్ మృతి పట్ల ప్రధాని మోడీ**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్‌తో తనకున్న అనుబంధాన్ని ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. దేశం ఒక విశిష్ట నాయకుడిని కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశం తన అత్యంత విశిష్ట నాయకులలో ఒకరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ జీని కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేశారు ప్రధాని మోడీ. నిరాడంబరమైన మూలాల నుంచి వచ్చినప్పటికీ.. క్రమంగా ఎదిగి, గౌరవనీయమైన ఆర్థికవేత్తగా ఎదిగాడు. అతను ఆర్థిక మంత్రిగా సహా వివిధ ప్రభుత్వ పదవులలో పనిచేశారు. సంవత్సరాలుగా మన ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారు. పార్లమెంట్‌లో ఆయన చేసిన జోక్యాలు కూడా తెలివైనవి. మన ప్రధానిగా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన్మోహన్ సింగ్ విస్తృతంగా కృషి చేశారని మోడీ ప్రశంసించారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ మన్మోహన్ సింగ్‌ను పలుమార్లు కలిసినట్లు తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ, నేను ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పరస్పరం సంభాషించాము. మేము పాలనకు సంబంధించిన వివిధ విషయాలపై విస్తృతమైన చర్చలు జరిపాము అని నరేంద్ర మోడీ గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్‌లో జ్ఞానం, వినయం ఎల్లప్పుడూ కనిపించేవని ప్రధాని మోడీ అన్నారు. ఈ దుఃఖ సమయంలో, నా ఆలోచనలు డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ కుటుంబం, ఆయన స్నేహితులు, అసంఖ్యాక అభిమానులతో ఉన్నాయి. ఓం శాంతి అని సోషల్ మీడియా వేదికగా ప్రధాని మోడీ పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమపదించారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న డాక్టర్ మన్మోహన్ ఢిల్లీ ఏయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాసేపటి క్రితం కన్నుమూశారని తెలిసిందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా, ప్రణాళికా సంఘంలో కీలక బాధ్యతల్లో, యూజీసీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు దేశానికి వన్నెతీసుకొచ్చారు. పీవీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా.. దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో వారు పోషించిన పాత్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. 2019లో నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో వారు అప్పుడప్పుడూ పార్లమెంటు వీల్ చైర్లో రావడం నాకు గుర్తుంది. పార్లమెంటు సభ్యుడిగా వారి అంకితభావానికి ఇది నిదర్శనం. మేధావి, మితభాషి, సౌమ్యుడు, స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా.. మన్మోహన్ సింగ్ మన యువతరానికి ఆదర్శం అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు. నిరాడంబర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం భావితరాలకు స్ఫూర్తి దాయకం. ఆ మహనీయుని ఆత్మకు శాంతి సద్గతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. కాగా, కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను నిర్వహించనుంది. వారంపాటు సంతాప దినాలను కేంద్రం ప్రకటించింది.

## భారీ సాయం

రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటన చేసిన చంద్రబాబు ప్రధానంగా ఏపీని ఆదుకోవాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి చేశారు. ఏపీలో కీలక ప్రాజెక్టులు అన్నీ ఆర్థికంగా వెసులుబాటు లేక ముందుకు సాగని పరిస్థితిని ఆయన కూలంకషంగా వివరించారు అని అంటున్నారు. అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్ట్ కి 2025–2026 కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వాలని బాబు కోరారు. దండీగా నిధులు ఇచ్చి ఉదారంగా ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు అయితే కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్ ని ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతుంది అని అంటున్నారు. ఈ బడ్జెట్ కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సరైన టైం లోనే చంద్రబాబు ఢిల్లీకి వెళ్ళారు. తన వెంట కేంద్ర మంత్రులను పార్టీ కీలక నాయకులను ఆయన తీసుకుని వెళ్ళారు. బడ్జెట్ లో ఏ రంగానికి ఎంత ఇవ్వాలన్న దాని మీద ఆయన వివిధ శాఖల మంత్రులతో కలసి కోరారని చెబుతున్నారు మరి కేంద్ర ప్రభుత్వం బాబు విన్నపాలను ఆలకించి తగిన విధంగా ఏపీకి న్యాయం చేస్తుందా అన్నది చర్చగా ఉంది. ఎందుచేతనంటే 2025 అక్టోబర్ లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీకి కొత్త ఏడాది ప్రథమార్ధంలో ఎన్నికలు ఉన్నాయి. దాంతో కేంద్రం సహజంగానే ఆయా రాష్ట్రాలకు పెద్ద పీట వేస్తుంది అని అంటున్నారు. అదే సమయంలో ఎన్డీయేలో రెండవ పెద్ద పార్టీగా ఉన్న టీడీపీకి కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని అంటున్నారు. కానీ ప్రపంచ బ్యాంక్ రుణంగా ఇచ్చే నిధులకు కేంద్రం పూచీకత్తుగా ఉంది. అలాగే పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి పాత బకాయిలను రిలీజ్ చేసింది. అవసరం అయితే మరిన్ని నిధులను వచ్చే బడ్జెట్ లో కేటాయించవచ్చు. అమరావతికి కొత్తగా కేంద్ర సాయంగా నిధులు ఇస్తుందా అన్నది అయితే చూడాల్సి ఉంది అదే కనుక జరిగితే చంద్రబాబు ఢిల్లీ పర్యటన విజయవంతం అయినట్లే అని అంటున్నారు. ఏపీలో బీజేపీ మంత్రి ప్రభుత్వం లో ఉన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. మిత్రులుగా అంతా ఎన్డీయేలో కొనసాగుతున్నారు. దానికి తోడు విభజన హామీలు ఉండనే ఉన్నాయి. అందువల్ల కేంద్రం చొరవ తీసుకుని ఏపీకి ఎక్కువగా నిధులను బడ్జెట్ లో కేటాయించడం అవసరం అని అంటున్నారు. చంద్రబాబు అయితే కేంద్రం మీద ఏ రకమైన రాజకీయ ఒత్తిడులూ పెట్టడం లేదు. ఏపీ అభివృద్ధి కోసమే ఆయన నిధులను అడుగుతున్నారు. మరి కేంద్రం కూడా ఉదారంగా నిధులను ఇచ్చే విషయం ఆలోచించాలని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## కూటమి కోటకు బీటలు!

నుంచి నేతల నుంచి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం అవుతుండడం ఆందోళన కలిగించే పరిణామం. కేంద్రంలో బీజేపీ అధికారంలో నుంచి దింపడమే లక్ష్యంగా 24 విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది. కూటమికి రోజురోజుకూ బీటలు వారుతున్నది. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల వేళ ఈ విభేదాలు వెలుగు చూడగా.. ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా నిరసన వ్యక్తం అయింది. కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని ఎన్ని రోజులని భరిస్తాం అంటూ ఒక్కో పార్టీ నేతల నుంచి వాయిస్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనే ఆప్ తన స్పష్టమైన వైఖరిని చెప్పింది. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని, కూటమి తరపున పోటీ చేయబోమని తెలిపారు. ఒంటరిగానే పోటీచేస్తామని స్పష్టం చేశారు. మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో కూటమి, ఆప్ మధ్య దూరం మరింత పెరిగినట్లుగా తెలుస్తోంది. వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు.. ఇండియా కూటమి నుంచి ఏకంగా కాంగ్రెస్ పార్టీని తొలగించేందుకు కూటమిలోని ఇతర పార్టీలను సంప్రదిస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు తెలపడం ఆందోళన కలిగించే పరిణామం. ఆప్‌ను లక్ష్యంగా చేసుకొని అజయ్ మాకెన్‌తోపాటు ఇతర ఢిల్లీ కాంగ్రెస్ నేతలు పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆప్ పార్టీ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఢిల్లీలో మహిళా సమ్మాన్ యోజనలతోపాటు సంజీవని యోజనను ప్రభుత్వం నోటిఫై చేయలేదని ఢిల్లీ యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు చేయడాన్ని సైతం ఆప్ సీరియస్‌గా తీసుకుంది. అలాగే.. ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్ తప్పుడు, మోసపూరిత హామీలను ఇస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ తన ఫిర్యాదులో పేర్కొంది. దీనిపైనా ఆప్ సీరియస్ అయింది.

## బీఆర్ఎస్ పార్టీదే స్థానం!

తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఆర్ఆర్ఆర్ సినిమాకు మించి కలెక్షన్లు రాబట్టింది. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విరాళాలు, ఫండ్స్ ఈ పార్టీ వద్ద ఉండడం గమనార్హం. భారతీ రాష్ట్ర సమితి పార్టీ రిచెస్ట్ పార్టీగా నిలిచింది. దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో కంటే అత్యధిక ధనిక పార్టీగా గులాబీ పార్టీ టాప్‌లో నిలిచింది. ఏ పార్టీకి లేని డబ్బులు బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లోనే ఉండిపోయాయి. అయితే.. తమ వద్ద ఇన్ని డబ్బులు ఉన్నాయని స్వయంగా బీఆర్ఎస్ పార్టీనే వెల్లడించింది. ఈసీ వెబ్‌సైట్‌లోనూ ఆ లెక్కలను ఎంట్రీ చేశారు. %యాశ్రీంశీ =ఘు౦% - విమానం టైరులో డెడ్ బాడీ... ఎలా వచ్చింది? 2023–24 ఏడాదికి గాను అత్యధిక విరాళాలు పొందిన విషయంలో బీఆర్ఎస్ పార్టీ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఈసీ వెబ్ సైట్ ప్రకారం.. విరాళాల రూపంలో బీజేపీ అత్యధికంగా రూ.2,244 కోట్లను సాధించింది. పోయిన ఏడాదితో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికం అని వెల్లడించింది. ఇక తరువాతి స్థానంలో బీఆర్ఎస్ పార్టీ నిలిచింది. రూ.494.5 కోట్లతో సెకండ్ ప్లేసు సాధించింది. కాంగ్రెస్ పార్టీ రూ.288.9 కోట్లు పొందింది. వైసీపీ రూ.121.5 కోట్లు, డీఎంకే రూ.60 కోట్లు పొందినట్లు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వెల్లడించాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ ఖాతాలో రూ.1449 కోట్లు ఉండడం గమనార్హం. అంతకుముందు రూ.626 కోట్లతో ఒడిశాకు చెందిన బిజూ జనతాదళ్ పార్టీ టాప్ ప్లేసులో ఉండేది. కానీ.. ఇప్పుడు ఆ పార్టీని కిందకు నెట్టేసి కేసీఆర్ నాయకత్వంలోని పార్టీ టాప్ ప్లేసుకు వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ప్రారంభం నాటికి ఆ పార్టీ ఖాతాలో రూ.1,519 కోట్లు ఉన్నాయి. ఎన్నికల ప్రకటన వచ్చినప్పటి నుంచి ముగిసేలోపు బీఆర్ఎస్ పార్టీకి రూ.47.56 కోట్ల విరాళాలు వచ్చాయి.

## వైసీపీలో జమిలి నిర్ణయం

స్పందన రాలేదు. రాష్ట్రంలో కూడా.. బీజేపీ అధికారంలో ఉన్న నేపథ్యంలో కేంద్రంలోని పెద్దలు పెద్దగా పట్టించుకో లేదు. ఈ పరిణామాల క్రమంలోనే ఢిల్లీలో జగన్ ధర్నా, నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయనకు అనూహ్యంగా ఇండియా కూటమి నాయకుల నుంచి మద్దతు లభించింది. దీంతో వైసీపీ ఇండియా వైపు మొగ్గు చూపుతున్నట్టు చర్చ జరిగింది. దీనికితోడు.. కాంగ్రెస్ నేతృత్వం కాకుండా.. ఇంకెవరు ఇండియా కూటమికి మద్దతిచ్చినా.. తమకు అభ్యం తరం లేదన్న సంకేతాలు కూడా వైసీపీ నుంచి వచ్చాయి. దీంతో ఇక, వైసీపీ కేంద్రంలో ఇండియా కూట మి వైపు మొగ్గు చూపుతోందన్న చర్చ మొదలైంది. దీనికి కీలక నేత విజయసాయి రెడ్డి వంటి వారు కూడా.. దన్నుగా నిలిచారు. ఎందుకు ఇండియా కూటమితో ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ పరిణామం తో ఇండియా కూటమివైపు వైసీపీ మొగ్గు చూపుతోందని అంచనాలు వేసుకున్నారు. అయితే.. అనూహ్యంగా వైసీపీ ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవే శ పెట్టడానికి ముందు బీజేపీ పెద్దలు.. వైసీపీ కీలక నాయకుడు.. సాయిరెడ్డితో భేటీ అయ్యారు. ఆ తర్వాత.. ఏం జరిగిందో ఏమో.. అనూహ్యంగా జమిలి ఎన్నికలకు వైసీపీ జై కొట్టింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం అం టూ.. వైసీపీ పార్లమెంటులో మద్దతు తెలిపింది. ఇది తక్షణ అవసరం అంటూ.. రాజ్యసభలో సాయిరెడ్డి కూడా చెప్పుకొచ్చారు. దీంతో జమిలిని వ్యతిరేకిస్తున్న ఇండియా కూటమికి వైసీపీ దూరం జరిగినట్టు స్పష్టమైంది. మొత్తంగా కూటమికి మద్దతు ఇచ్చే విషయంలో యూటర్న్ తీసుకోవడం.. వెనుక కేసుల వ్యవహారాలే ఉన్నాయన్నది రాజకీయ వర్గాల టాక్!!

## సీఎంతో సినీ ప్రముఖుల భేటీ

సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధి, తాజా పరిణామాల మీద చర్చించారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సహకారం ఉంటుందని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉందని.. సినీ ఇండస్ట్రీ, గవర్నమెంట్ కలిసి పని చేయాలని ప్రధానంగా సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలి. డ్రగ్స్ నియంత్రణపై అవగాహన, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో సినీ సెలబ్రిటీలు చొరవ చూపాలి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలో ఇండస్ట్రీ సహకారం ఉండాలి అని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, బెనిఫిట్ షోల విషయంలో అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే అని, ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక సినీ పెద్దలు తమ అభిప్రాయాలను సీఎంతో పంచుకున్నారు. ప్రభుత్వం క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ కల్పిస్తేనే తెలుగు సినీ ఇండస్ట్రీ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని, హైదరాబాద్ వరల్డ్ సినిమా క్యాపిటల్ గా మారాలనేదే తమ కోరిక అని అక్కినేని నాగార్జున అన్నారు. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలని అభిప్రాయ పడ్డారు. గవర్నమెంట్ పై తమకు పూర్తి నమ్మకం ఉందని, ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిందని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలని.. హైదరాబాద్ ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ గా చేయాలనేది తమ డ్రీమ్ అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇండస్ట్రీకి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని, ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎనిమిది సినిమాలకు స్పెషల్ జీవోలు ఇచ్చిందని తెలిపారు. 'పుష్ప' సినిమా ఈవెంట్ కోసం పోలీసు గ్రౌండ్ ఇచ్చామని, తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఐటీ, ఫార్మా రంగాలతో పాటు సినీ రంగం కూడా తమకు ముఖ్యమని అన్నారు. ప్రభుత్వానికి, ఇండస్ట్రీకి మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ నుంచి కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా కృషి చేస్తాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. అల్లు అర్జున్, రానా లాంటి సూపర్ స్టార్లు మాకు గర్వకారణం అని సినీ ప్రముఖుల సమావేశంలో రేవంత్ రెడ్డి కామెంట్ చేసినట్లు తెలుస్తోంది. వాళ్లంతా మా ముందు పెరిగిన వారు. వాళ్ల మీద మాకు ఎలాంటి కోపం, ద్వేషం లేదు అని అన్నారట. ఇక సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ముఖ్యమంత్రి ట్విట్టర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సమావేశం అనంతరం దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు సినీ ఇండస్ట్రీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని సీఎం సూచించారని తెలిపారు. దేశంలో తెలుగు సినిమాకు ఓ గౌరవం దక్కుతోంది. తెలుగు సినిమా ప్రపంచ స్థాయికి చేరడానికి ఇండస్ట్రీ, ప్రభుత్వం కలిసి పనిచేయాలని చర్చించాం. హైదరాబాద్‌లో హాలీవుడ్ సినిమా షూటింగ్‌లు జరిగే స్థాయికి వెళ్లాలని సీఎం చెప్పారు. సినీ ఇండస్ట్రీని ప్రపంచంలోనే నంబర్ వన్ గా చేయడం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తాం. ప్రభుత్వంతో కలిసి హైదరాబాద్ ను ఇంటర్నేషనల్ సినీ ఇండస్ట్రీ హబ్ గా మారుస్తాం అని దిల్ రాజు అన్నారు. సీఎం తమకు బిగ్ ఛాలెంజ్ ఇచ్చారని, అది రీచ్ అవాలని చూస్తున్నామని.. సంక్రాంతి సినిమాలు, టికెట్ రేట్లు, బెనిఫిట్ షోలు అనేవి ఇంపార్టెంట్ కాదని.. అది చాలా చిన్న అంశమని చెప్పుకొచ్చారు. అల్లు అర్జున్ ఘటనపై రేవంత్ ప్రత్యేకంగా ఏమీ మాట్లాడలేదని మురళీమోహన్ తెలిపారు. సినీ ఇండస్ట్రీకి ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని సీఎం అన్నారని.. బెనిఫిట్ షోలు, అవార్డుల గురించి సమావేశంలో మాట్లాడడం జరిగింది అని చెప్పారు. ఇకపోతే ముఖ్యమంత్రితో సమావేశంలో 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు పాల్గొన్నారు. నాగార్జున, వెంకటేశ్, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్, సురేష్ బాబు, మురళీ మోహన్, సి. కళ్యాణ్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కె.ఎల్.నారాయణ, దామోదర్, నాగవంశీ, గోపీ ఆచంట, బీవీఎన్ ప్రసాద్, వంశీ పైడిపల్లి, నవీన్, రవిశంకర్, యూవీ వంశీ, త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీను, హరీశ్ శంకర్, కొరటాల శివ, వశిష్ఠ, సాయి రాజేశ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, శివ బాలాజీ తదితరులు ఈ భేటీలో ఉన్నారు.

## నాగబాబు, పల్లాకు చాన్స్!

చెబుతున్నారు. క్యాబినెట్లోకి కొత్తగా ఒకరిద్దరిని తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. దీంతో సంక్రాంతికి మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు మొదలయ్యాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారని ప్రచారం ఊపందుకుంది. సంక్రాంతి పండగ కానుకగా ఇద్దరికి క్యాబినెట్ బెర్తు ఇస్తామని హామీ ఇచ్చినట్లు టీడీపీ వర్గాల సమాచారం. మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీ ఉంది. కానీ, ముఖ్యమంత్రి ఇద్దరికి క్యాబినెట్లో తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఎవరిపై వేటు పడుతుందనేది పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంట రేపుతుంది. ప్రస్తుతం 24 మంది మంత్రుల్లో ఒకరిద్దరి పనితీరుపై ముఖ్యమంత్రి పూర్తిగా అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. వీరి స్థానంలో కొత్తవారిని తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం టీడీపీలో మంత్రి పదవులపై చాలా మంది ఆశతో ఉన్నారు. కానీ, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు బాహటంగా ప్రకటించారు. నాగబాబు రాజ్యసభ సభ్యత్వం ఆశించారు. కానీ, ఇటీవల జరిగిన మూడు రాజ్యసభ స్థానాల ఉప ఎన్నికల్లో బీజేపీ ఒక స్థానాన్ని తీసుకుంది. దీంతో జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరిక మేరకు నాగబాబును మంత్రిని చేసేందుకు చంద్రబాబు మాటిచ్చారు. అయితే ప్రస్తుతం నాగబాబు అసెంబ్లీ, మండలిలో సభ్యుడిగా లేరు. దీంతో ఆయనను ముందుగా ఎమ్మెల్సీ చేసి ఆ తర్వాత మంత్రిని చేయాలని అనుకున్నారు. మార్చి వరకు మండలికి ఎన్నికలు జరిగే అవకాశం లేనందున సంక్రాంతికే క్యాబినెట్ విస్తరించి నాగబాబును మంత్రి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి చంద్రబాబు కూడా సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో నాగబాబుతో పాటు మరికొందరికి మంత్రి పదవులివ్వాలనే ప్రతిపాదన టీడీపీ నుంచి వస్తోంది. ప్రస్తుతం టీడీపీలో చాలా మంది సీనియర్లు మంత్రి పదవులను ఆశిస్తున్నారు. ముఖ్యంగా విశాఖ జిల్లా నుంచి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి జ్యోతుల నెహ్రూ, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి పితాని సత్యానారాయణ, ఎన్టీఆర్ జిల్లా నుంచి దేవినేని ఉమా, రాయలసీమ నుంచి పరిటాల సునీత తదితరులు మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మంత్రివర్గంలో తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు చెబుతున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా మెరుగైన పనితీరు కనబరుస్తున్న పల్లా,

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ డిసెంబర్/27/2024




www.viswamvoice.com

## ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు
# పాల్పడిన వారిపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 26: ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఎస్సీ ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ నిఘా మరియు పర్యవేక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ పోలీస్ న్యా యవ్యవస్థలు కృషి చేయా లన్నారు. ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి, పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కమిటీ సభ్యులు అంకిత భావంతో పాటుపడాలన్నారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసు కోకుండా చూడాలన్నారు జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్సీ ఎస్టీలపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత చట్టాల పట్ల అవగాహన పెంపొం దించా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులలో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగ కుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయాలన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరగాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచే యాలని కోరారు గతంలో జరిగిన కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను, ఈ త్రైమాస కాలంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 95 కేసులు నమోదు కాగా వీటిలో ప్రాథమిక విచారణ దశలో 52 కేసులు, చార్జి సీటు దశలో 49 కేసులు, పోస్ట్ మార్టం దశలో రెండు కేసులు ఉండగా సంబం ధిత బాధితులకు రూ 81, లక్షల 25 వేలు చెల్లించాల్సింది ఉందని 30 లక్షలు మేర మాత్రమే నిధులు ఇటీవల మంజూరు కావడం జరిగిందన్నారు పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్థానికంగా కోనసీమ జిల్లాకు ఎస్సీ ఎస్టీ కోర్టు మంజూరు అయిందని తెలిపారు ఎస్సీ ఎస్టీలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా కల్పిస్తున్న రుణ సదుపాయాల ద్వారా సుస్థిర జీవనో పాదుల కల్పనకు పాటు పడాలన్నారు అర్దబ్ల్యూ ఎస్ వారు ఎస్సీ ఎస్టీ కాలనీలకు జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిని వేయాలన్నారు. సఫాయి కర్మచారి కార్మికులకు పథకాల ద్వారా లబ్ధిని చేకూర్చాలన్నారు పీఎం అజయ్ కార్యక్రమం ద్వారా మండలానికి నాలుగు చొప్పున యూనిట్లు గ్రౌండ్ చేయాలన్నారు. డ్వామా ద్వారా వేతన జీవులకు నూరు శాతం పని దినాలు సరాసరి వేతనాలు చెల్లిస్తూ మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా ఆవాసాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. లక్షిత వర్గాల వారికి ఉద్యాన సాగును పథకాలు,రాయితీలతో ప్రోత్సహించి జీవన ప్రమాణాలను మెరుగుప రచాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా నిర్దేశిత ఎస్సీ ఎస్టీ లబ్ధిదా రులకు ట్రావెలింగ్ బిజి నెస్ క్వాయర్ పరిశ్రమల కు రాయితీతో యూనిట్లు గ్రౌండ్ చేయాలన్నారు. అదేవిధంగా పశు సంవర్ధక శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా లక్షిత వర్గాలకు లబ్ధిని చేకూర్చాలన్నారు స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ పోలీస్ అధికారులు తమ స్టేషన్లకు వచ్చిన ఫిర్యా దులపై రాజీపడాలని ధోరణిని ప్రదర్శించడంతో మరల అవే కేసులు పునరావృతం అయ్యి జటిలంగా మారుతున్నాయని కావున ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో స్వీకరించి తప్పనిసరిగా విచారించాలని సూచించారు. కేసులలో ఎఫ్ఐ ఆర్, చార్జి సీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాలు ప్రతి శాఖలో సంక్షేమ పథ కాలకు నిధులు మంజూరు కేటాయింపులపై సంబంధిత శాసన సభ్యులకు నివేదిక సమర్పించిన యెడల ఆ యొక్క పథకాలకు అర్హుల ఎంపికకు అవకాశం అధికారులతో పాటు తమకు లభిస్తుందన్నారు తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విషయం లో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్య మైన పౌర జీవనాన్ని పెంపొందించేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్ర మైన అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవ కాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందుకు ఈ చట్టం రూపొందించబడిందన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటికేసుల విచార ణ వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించా లన్నారు. దోషులకు తప్పనిసరిగా శిక్షపడా లని ప్రేరేపిత కేసులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు, లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని,అదే స్ఫూర్తితో కమిటీ సభ్యులు ప్రయోజనకరమైన, నిర్మాణాత్మ కమైన సూచనలు, సమీక్షలతో ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచే యాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కేసుల పరిశోధన విచారణ ప్రగతి, విచారణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవె న్యూ శాఖలు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, అడ్మిన్ ఎస్పీ ప్రసాద్, డిఆర్ఓ ఇన్చార్జ్ కే మాధవి, ఆర్డీవోలు పీ శ్రీకర్ డి అఖిల, జిల్లాస్థా యి అధికారులు డిఎస్పీ లు తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘాతో పాటుగా
# డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలి

**ఆర్.డి.ఓ కె మాధవి**





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 26: గర్భస్థ పిండ ఆరోగ్య పరిశీలన కొరకు వినియో గించే అల్ట్రా స్కానింగ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘాతో పాటుగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆర్డీవో కె మాధవి తెలిపారు గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డివిజన్ స్థాయి (పీసీ, పీఎన్ డీటీ) లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 చట్టం అమలు తీరు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించేందుకు ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తదనుగుణంగా అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణ కు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధా రణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు గైకొనాలని ఆమె కమిటీ సభ్యులకు సూచించారు. డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిం చాలన్నారు. కమిటీ సభ్యులు గ్రామ స్థాయిలో కూడా అనధికారికంగా జరుగుతున్న అబార్షన్లను గుర్తించి లింగ నిర్ధారణ నిషేధిత చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ల రెన్యువల్ నిమిత్తం డివిజన్ స్థాయి కమిటీ ఆమోదించిన దరఖా స్తులను జిల్లా స్థాయి కమిటీకి నివేదించాలని సూచించారు ప్రతి స్కానింగ్ సెంటర్లోను చట్టానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను, వివరాలతో తప్పని సరిగా ప్రదర్శిస్తూ ఆడ పిల్లల పట్ల వివక్షతను పూర్తిగా రూపు మాపుతూ స్త్రీ పురుష లింగ నిష్పత్తి సమానత్వ సాధన ద్వారా ఆరోగ్యకర సమాజ స్థాపనకు సమిష్టిగా పాటుపడాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగనిర్ధారణ నిషేధ చట్టం అమలు విధి విధానాలపై ప్రజల్లో పరిపూర్ణ అవగాహన పెంపొందించాలన్నారు. అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి ప్రసంగిస్తూ ఆడ శిశువుల పట్ల వివక్షత జరిగే ప్రాం తాలలో భ్రూణ హత్యలను నివారిం చడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డెకాయ్ ఆపరేషన్ నిర్వహించా లన్నారు. గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్విని యోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచాలన్నారు. అల్ట్రా సౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించు కోవడం చట్ట రీత్యానేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లింగ వివక్షతకు తావు లేకుం డా చర్యలు చేపట్టాలన్నారు పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమ న్వయం విస్తృత అవగాహన పెంపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రసూ తి వైద్య నిపుణులు డాక్టర్ మాధురి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పి వి పృధ్వీరాజ్ రేడియాలజిస్ట్ డాక్టర్ భరత్ సిఐ వీరబాబు లీగల్ సెల్ ఎన్జీవోల ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ
# 100వ ఆవిర్భావ దినోత్సవం



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో నిన్న ఉదయం 10:30 గంటలకు జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని రామచంద్రపురం పార్టీ సీనియర్ కార్యవర్గ సభ్యులు పి. నరసింహారావు ఎగురవేశారు. అనంతరం నరసింహారావు,పి రాము,వి.గోపాలరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 26 డిసెంబర్ 1925 తేదీన కాన్పూర్ లో పుట్టిందని, పుట్టుకతోనే వలస పాలకులైన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పెట్టిన అనేక కుట్ర కేసులను ఎదుర్కొంటూనే దీటుగా పోరాటాలు కొనసాగించింది అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని,దున్నే వాడికి భూమి కావాలని,కార్మికులకి 8 గంటల పని దినాలు కావాలని డిమాండ్ చేసి సాధించారు. విద్యార్థులకు (ఏ.ఐ.ఎస్.ఎఫ్) యువకులకు (ఏ.ఐ.వై.ఎఫ్) రైతులకు (ఏ.ఐ.కే.ఎస్) ప్రజలను చైతన్యపరచడానికి ప్రజానాట్యమండలి (ఇప్టా) మహిళలకు (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) మొదలగు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి భారత సమాజాన్ని స్వాతంత్ర సంగ్రామానికి సిద్ధం చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన మొట్టమొదట ఎన్నికల్లో భారత దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. కార్మికులకి రైతులకి విద్యార్థులకు మహిళలకు అనేక సంక్షేమ చట్టాలు చేయాలని పార్లమెంట్లో డిమాండ్ చేసి సాధించారు. నాటి నుండి నేటి వరకు ఒకే ఎన్నికలు గుర్తుతో(కంకి కొడవలి) ఉన్న ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. కావున భారత్ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా మనమందరం దేశంలో సామాజిక న్యాయం, లౌకికవాదం , ప్రజాస్వామ్యం వ్యవస్థల రక్షణకు నడుం బిగించాలి అన్నారు. నేటి కార్యకర్తలు కూడా ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ప్రజానాట్యమండలి బృందం పార్టీ చరిత్రకు సంబంధించినవి గేయాలు ఆలపించి సభ్యులందరినీ చైతన్యపరిచారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రజాసంఘాల నాయకులకు రామచంద్రపురం కమ్యూనిస్టు పార్టీ తరపున వై. దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

## కూటమి పాలన వచ్చినా ప్రభుత్వ అధికారులు
# కుల పత్రాలు జారిచేయడంలో జాప్యమా?

**టీడీపి పాలనలోనూ అధికారులు తోటకే కొమ్ముకాస్తారా ?**

**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బెయిల్ పిటిషన్ పై క్రాస్ ఆపిల్ వేయాలి : విదసం నేత డాక్టర్ బూసి డిమాండ్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కోనసీమలో అధికారులు వైసిపి ఎమ్మెల్సి తోట త్రిమూర్తులు కే కొమ్ము కాసే వైఖరి మారలేదని,అట్రాసిటీ కేసులో నిందితులను కాపాడే అధికారులపై సెక్షన్ 4 ప్రకారం చర్యలు తీసుకోవాలని విదసం ( విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంచలన అట్రాసిటీ కేసు వేంకటాయి పాలెం శిరో మండనం కేసులో బెయిల్ మీదున్న తోట త్రిమూర్తులు పై ప్రభుత్వం తరఫున హై కోర్టు లో తక్షణమే క్రాస్ అప్పీల్ వేయాలని భాదితులుతో విదసం ప్రతినిధులు కలెక్టరును కలిసి వినతపత్రం అందజేశారు. అనంతరం పత్రికా ప్రతినిధులతో బూసి వెంకటరావు మాట్లాడుతూ 1996లో వేంకటాయి పాలెం దళితులకు తోట త్రిమూర్తులు శిరో మండనం చేసిన కేసులో త్రిమూర్తులు, అతని సోదరులకు 18 నెలలు జైలు శిక్ష పడిందని ఈ శిక్షను రద్దు చేయాలని, త్రిమూర్తులు ఏప్రిల్ నెలలో హైకోర్టులో అప్పీలు వేశారని,ఈ అప్పీల్ ను ఛాలెంజ్ చేస్తూ క్రాస్ అప్పీల్ వేయాల్సిన పోలిసు అధికారులు వైసీపీ నాయకుడు తోట త్రిమూర్తులు కొమ్ము కాసి బాధిత దళితులకు అన్యాయం చేశారని విమర్శించారు. బాదితుల పిల్లలకు కేస్టు సర్టిఫికెట్లు మంజూరులోనూ రెవిన్యూ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారని, త్రిమూర్తులు అప్పీల్ పై హైకోర్టు నుండి పోలీసు అధికారులకు ఏప్రిల్ నెలలో నే సమాచారం వచ్చినా నేటికి 8 నెలలు గడిచినా త్రిమూర్తులు కు వ్యతిరేకంగా కోర్టు ప్రక్రియ చేపట్టలేదన్నారు. ఇది పూర్తిగా ముద్దాయి తోట త్రిమూర్తులు ను జైలు శిక్ష నుండి కాపాడటానికి అదికారులు పన్నిన కుట్ర కాదా అని ప్రశ్నించారు. ఇక్కడ త్రిమూర్తులను కాకినాడలో రేషన్ అక్రమార్కులను, మచిలీ పట్నంలో పేర్ని నాని ని కాపుడుతున్నది వైసిపి అనుకూల అధికారులే ఆని ఎత్తి చూపారు. ఇప్పటికైనా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ చైర్మన్ కలెక్టరు చర్యలు తీసుకుని తక్షణమే క్రాష్ అప్పీల్ వేసి త్రిమూర్తులను జైలుకు పంపాలని,నేరస్తులకు కొమ్ము కాసే అధికారులపై సెక్షన్ 4 కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవు తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస రావు,వి.రామకృష్ణ , విదసం నేతలు బూల భాస్కర రావు,మూర మహేశ్,మోహన్,బడుగు జోగేష్,ఎస్ తులసి ప్రసాద్,బాబురావు,కోటి చిన రాజు తదితరులు పాల్గొన్నారు..

# బాదుడే బాదుడు... విద్యుత్ చార్జీల మోత



**నేడు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసన... వైయస్సార్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపు**

**మండపేట టౌన్ విశ్వం వాయిస్ :** కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని వైఎస్ఆర్సిపి అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు. ఇసుక దొరక్క ఏడు నెలలుగా భవన నిర్మాణరంగం చతికిల పడిందన్నారు. మరోవైపు రైతన్నకు ఇస్తానన్న పెట్టుబడి సాయం అందించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి కార్మికకర్షకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విమర్శించారు. దీనికి తోడు మునిగే నక్కపై తాటిపండు పడ్డట్టు విద్యుత్ చార్జీలు భారం మరింత కుంగా తీసిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసన గా, ప్రజలకు అండగా నిలబడ్డానికి వైయస్సార్ పార్టీ విద్యుత్ ఛార్జీలు పెంపుపై పోరాటానికి సిద్ధమైందన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు శుక్రవారం విద్యుత్ ఛార్జీలు పెంపుపై ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ల ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మండపేట నియోజవర్గంలోని పార్టీ శ్రేణులంతా శుక్రవారం ఉదయం 10 గంటలకు మండపేటలోని విజయలక్ష్మి నగర్ లో వైఎస్ఆర్సిపి కార్యాలయానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు భారీగా తరలివచ్చి నిరసనలో పాల్గొనాలని ఎమ్మెల్సీ తోట పిలుపునిచ్చారు.

# మండపేట రూరల్ ఎస్ఐగా బుజ్జిబాబు



**మండపేట మండలం, విశ్వం వాయిస్ :** మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా పి బుజ్జి బాబు గురువారం భాద్యతలు చేపట్టారు. ఈయన రాయవరం నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు.కాగా ఇక్కడ ఎస్ ఐ గా పనిచేసిన సురేష్ బాబు రాయవరం పి ఎస్ కు బదిలీ అయ్యారు. బుజ్జి బాబు ఇప్పనపాడు లోని రూరల్ పి ఎస్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణ కు కృషి చేస్తానని చెప్పారు.

# వాడ్రేవు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు



రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-రామచంద్రపురం పట్టణానికి చెందిన మున్సిపల్ చీఫ్ విప్, కౌన్సిలర్,సీనియర్ న్యాయవాది వాడ్రేవు సాయిప్రసాద్, పి.ఆర్.టి.యు టీచర్స్ యూనియన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి వాడ్రేవు శ్రీనివాస్ మాతృ వియోగం పొందారు.వారిని పి.డిఎస్.యు ఏ.పీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు,అరుణోదయ ఏ.పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, రామచంద్రపురం సీనియర్ న్యాయవాది నీలం మధుసూదన్ రావు,సంపత్ కుమార్ తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.




## పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాఠశాలను ఎం.ఈ.ఓ ఒకటి పి. రామలక్ష్మణమూర్తి ,ఎంఈఓ రెండు వై. సూర్యనారాయణ గురువారం సందర్శించారు. మండల కేంద్రమైన రాయవరం దళితవాడిలో గురువారం పాఠశాలను ఎంఈఓ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలు హాజరు శాతాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అప్పారావుని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత పై ప్రధానోపాధ్యాయునికి తగు సూచనలు అందజేశారు. సంక్రాంతి అనంతరం మధ్యాహ్నం భోజనం మెనూలో మార్పు చేశారని తెలియజేశారు . అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో గల బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సరఫరా అవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా పాఠశాల ఆయాలకు నూతన వస్త్రాలను ఎంఈఓ చేతుల మీదుగా హెచ్ఎం అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నల్ల వంతెన వద్ద ఉన్న స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో జరిగిన ఘన నివాళి, పేదల కోసం పోరాటం చేసిన పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా విగ్రహానికి కి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరర్ సుగ్గు ప్రసాద్, పట్టణ కార్యదర్శులు పేరి శర్మ, మొల్లెటి వెంకటేశ్వరరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాపు నాయకుల ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని పసలపూడి నీటి వినియోగదారుల సంఘం టి సి సభ్యులు పేకేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని సోమేశ్వర గ్రామంలో గురువారం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వంగవీటి రంగా విగ్రహానికి కాపు సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పసలపూడి నీటి వినియోగదారుల సంఘం టిసి సభ్యులు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహా నాయకుడు వంగవీటి అని ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ కూడా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాకా నాగేంద్ర ,గరగ కామరాజు ,తదితర కాపు సామాజికవర్గ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీలు బాదుడుపై నేడు పోరుబాట

## రామచంద్రపురం వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కరెంట్ చార్జీలు పెంపు పై పోరుకు సిద్ధం అవుతున్న రామచంద్రపురం వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్. కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపు పై ప్రజల తరుపున నిరసనగా వైయస్ఆర్ సిపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని సూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా నేడు శుక్రవారం ఉదయం రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి శీలం వారి సావరంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం వరకు భారీ ర్యాలీ గా వెళ్లి ఎలక్ట్రికల్ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరవుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం జయప్రదం చేయాలనీ రామచంద్రపురం నియోజకవర్గంలో జడ్పిటిసిలు, ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు.

# సీయోను తోట స్వస్థత సాల క్రిస్టమస్ వేడుకలు









రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి శివారు లక్ష్మీ పాలెం దగ్గరలో రెవరెండ్ వివి వరప్రసాద్ అయ్యగారి సీయోను తోట స్వస్థతశాల లో క్రిస్టమస్ వేడుకలు అంగరంగ వైభవంగా బాల యేసు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు .క్రిస్మస్ గీతాలతో నాట్యాలతో యువత ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ వారి కుమారులు సంఘ సభ్యులు భక్తుజనులు విశ్వాసులు తదితరులు వేలాదిగా పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,చిర్ల అభిమానులకు అందరికీ నమస్కారం శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేట నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన కరెంటు చార్జీలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నారు.ఉదయం 9 గంటలకి రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు అందరూ రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు రావాల్సిందిగా కోరుచున్నాము.అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి కొత్తపేట ఎలక్ట్రికల్ డి ఈ ఆఫీస్ కి వెళ్లి వినతిపత్రం అందజేస్తారు కావున నాయకులు,కార్యకర్తలు, చిర్ల అభిమానులు, అందరూ విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని తెలియజేశారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి వర్ధంతి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కొత్తపేట పాత బస్టాండ్ లో కూటమి నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర రావు సలాది రామకృష్ణ ధర్నాల రామకృష్ణ ముత్యాల బాబ్జి మిద్దె ఆదినారాయణ పాలూరు సత్యానందం వాసంశెట్టి సత్యనారాయణ విల్లా వీర మారుతీ ప్రసాద్ చోడ పనీడి భాస్కరరావు పలివెల సర్పంచ్ సాదేశ్రీను ముద్రగడ సత్తిబాబు చిక్కం హనుమంతు కాశి రాజు పాలింగి శ్రీను ముద్రగడ ఫణి బొక్క ప్రసాద్ సత్తిబాబు ఎలిశెట్టి ప్రభాకర్ కముజు తాతాజీ రాయి దుర్గారావు ముద్రగడ ప్రసాద్ పెనుమల్ల అన్నారం అన్యం మునేష్ నారాయణ తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించినారు.

# వంగవీటి 36వ వర్ధంతి

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా

### కాపు సంఘం అధ్యక్షుడు జిన్నూరి సాయిబాబా



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట కాపు సంఘం అధ్యక్షుడు జిన్నూరి సాయిబాబా ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి గురువారం జరిగింది.ఈ సందర్భంగా కాపు కళ్యాణ మండపంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కరాచీ సెంటర్ వద్ద రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శెట్టి నాగేశ్వరావు, దూలం నాగు, కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మెండు బాపిరాజు, కార్యదర్శి యాళ్ళ శ్రీనివాస్, కాపు నాయకులు పోతంశెట్టి వరప్రసాద్, పేపర్తి వీర వెంకట సత్యనారాయణ (సాంబు), కొప్పిరెడ్డి కృష్ణ, కందుల శ్రీనివాస్, జొన్నపల్లి శివ, తణుకు అశోక్ ,శెట్టి ఆనంద్,ఈలి తాతాజీ , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటిల్లో శ్రీ సరస్వతి విద్యనికేతన్ విద్యార్థుల ప్రతిభ



**కొత్తపేట రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం ఓపెన్ జాతీయ స్థాయి పోటిల్లో శ్రీ సరస్వతి విద్యనికేతన్ విద్యార్థుల ప్రతిభ కాకినాడలో విక్టరీ కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మూడోవ ఓపెన్ జాతీయ స్థాయి పోటీలలో రావులపాలెం మండలం పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు బాలికల కటాస్ విభాగంలో ఎమ్ బిందు గోల్డ్ మెడల్, బాలుల విభాగంలో ఏ. బోగేష్ గోల్డ్, ఏ. తేజ సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ వీటి సంధ్యారాణి గురువారం నాడు తెలిపారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ సత్య మహాలక్ష్మి, సీనియర్ మాస్టర్ ఈ సత్య శ్రీ, స్కూల్ సిబ్బంది గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

# ఉండురు గ్రామంలో రెవిన్యూ గ్రామ సభ కార్యక్రమం




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**-రామచంద్రపురం మండలం ఉండురు గ్రామములో రెవిన్యూ సదస్సులు గ్రామ సభ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ ఎం.సావిత్రి,మండల సర్వేయర్ నాగేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వాసంశెట్టి సత్యదేవ ప్రసాద్,దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు హాజరై రైతుల నుండి పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్ల సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చిగురుపాటి. సాయిరామ్ పాల్గొని గ్రామములో సర్వీస్ ఇనాం కమ్మరి,కుమ్మరి, మంగలి,చాకలి చమారు భూములు సర్వే నెంబర్లను ఎల్ పి ఎం నంబర్లను ఫ్రీ హోల్డ్ చేయాలని, ఫ్రీ హోల్డ్ చేయనీ కారణంగా రిజిస్ట్రేషన్లు మరియు క్రాప్ లోన్ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ దృష్టికి తెల్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు రజనీ కుమార్,విఆర్ఓ సలాది.చరణ్, పైడిమల్ల.సత్తిబాబు, గండి.సురేష్,ఎం.లత మరియు గ్రామ సర్వేయర్ సుందరపల్లి నాగేంద్రప్రసాద్, గొల్లపల్లి గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.ఈ గ్రామ సభ లో రైతులనుండి రీసర్వే సమస్యలపై రెండు దరఖాస్తులు అలానే మ్యుటేషన్ కొరకు ఒక దరఖాస్తు తో మొత్తం 3 అర్జీలు అందాయి తెలిపారు.

# ఫ్లైవర్‌పై రోడ్ ప్రమాదం

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**మండపేట మండలం, విశ్వం వాయిస్ :** మండపేట మండలం ద్వారపూడి ఫ్లైఓవర్ పై జరిగిన ప్రమాదం లో గాయాల పాలైన కేశవరం గ్రామానికి చెందిన గానుగుల ప్రేమ్ కుమార్(16) రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.గురువారం ఉదయం కేశవరం నుండి ద్వారపూడి వస్త్రాలు కొనుగోలుకు మోటర్ సైకిల్ పై వచ్చాడు. ద్వారపూడి ఫ్లై ఓవర్ వద్ద మోటర్ సైకిల్ అదుపు తప్పి పడిపోయింది. దీంతో తలకు తీవ్ర గాయం కాగా అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. రాజమహేంద్రవరం తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడనీ స్థానికులు చెప్పారు. ఈ యువకుడి జి ఎర్రం పాలెం స్వగ్రామం. తండ్రి గతంలో మరణించడంతో తల్లి , కుమారుడు కేశవరంలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. తల్లి చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. అందొచ్చిన కుమారుడు మృతి తో తల్లి రోదన పలువురిని కంటనీరు పెట్టిస్తోంది. మండపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పల్లూరు గ్రామంలో
# పేసా గ్రామసభ ఏర్పాటు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, పల్లూరు గ్రామంలో (పేసా ) గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. పల్లూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో కార్యదర్శిగా మడెం విజయ్, మడెం బాబురావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా ఎన్నుకోబడిన వారు అన్ని కార్యకలపాలలో గ్రామస్తులకు అండగా ఉంటామని తెలిపారు.

## ఎటపాక నూతన ఎస్సైగా
# అప్పలరాజు బాధ్యతలు స్వీకరణ



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా గుంటుబోయిన అప్పలరాజు గురువారం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు ఎటపాక ఎస్సైగా పనిచేసిన పార్థసారధి గుర్తేడు పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ (డిఎస్బీ) విభాగంలో పాడేరులో ఎస్సైగా పనిచేస్తున్న అప్పలరాజును ఎటపాక ఎస్సైగా అధికారులు బదిలీ చేశారు. దాంతో నూతన ఎస్సైగా అప్పలరాజు బాధ్యతలు స్వీకరించారు.







## గ్రామీణ వైద్యుల్ని కమ్యూనిటీ
# పారామెడిక్సుగా గుర్తించాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జీవో ఎంఎస్. నెం. 429, 465 లను సమీక్షించి గ్రామీణ వైద్యులను కమ్యూనిటీ పారామెడిక్సుగా గుర్తించాలని కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరెళ్ళ గణపతిరావు డిమాండ్ చేసారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం ఎస్.ఏ.ఎల్. ఫంక్షన్ హాల్లో గ్రామీణ వైద్యులకు కాకినాడ రాఘవ ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్స్ నెక్కంటి నగేష్, నెక్కంటి రాఘవ చౌదరి, వల్లూరి లోకేష్ లతో గుండె, ఎముకలు, నరాల, ఎమర్జెన్సీ కేర్ పై వైద్య విజ్ఞాన అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. శంఖవరం మండలం శాఖ అన్నవరం కన్వీనర్స్ రాజాన రాజేష్, ఎం.దేవదాస్, గ్రంధి వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గణపతిరావు మాట్లాడారు. గ్రామీణ అనుభవ ప్రాథమిక వైద్యులు పరిధికి మించిన వైద్యం చేయరాదని, ప్రథమ చికిత్సలు మాత్రమే చేసి మెరుగైన వైద్యం కొరకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు రోగులను పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్నుని సత్యనారాయణ (కోటిబాబు), రాష్ట్ర గౌరవ సలహాదారు ఎస్.ఎ. ఖాదర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలగంశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి ఈశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు అందే చిట్టికొండ, గౌరవ సలహాదారు తిరుమళ్ళ సత్యానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేపల్లి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఇందన సత్తిబ్రాజు, జిల్లా కార్యదర్శి శ్రీపతి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కదుపు మోహన రావు, కొట్టు సతీష్, జిల్లా సమాచార ప్రచార కార్యదర్శి ఇసరపు శివబాబు, విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు అయినంపూడి నారాయణ మూర్తి రాజు. విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ళ వెంకట సత్యనారాయణ, తుని టౌన్ అధ్యక్షులు నరాలశెట్టి సత్య, తొండంగి మండలం కన్వీనర్స్ యాసరపు వెంకట్రావు, డి.జయరాజ్, ఇందుగులపల్లి సూరిబాబు, మహిళా సభ్యులు ఉమ్మడి విశాఖ, తూర్పు గోదావరి జిల్లా సభ్యులు సుమారు మూడు వందల మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై చేసిన నిరాధార
# ఆరోపనలు సరి కాదు
### టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలం అహోర్నిసలు నిశ్వార్థంగా పని చేస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి, ఆమె భర్త తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ పై ఎమ్మెల్సీ అనంతఉదయ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి నిరాధార ఆరోపణలు చేయడం సరి కాదని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి పార్టీ కార్యాలయం నందు స్థానిక పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శిరీషదేవి, విజయ భాస్కర్లు తన సొంత కారును అంబులెన్స్ గా మార్చి నిరుపేదలకు తమ సొంత ఖర్చులతో సేవలు అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. అలాంటి వారిపై తప్పుడు ఆరోపణ చేయడం రాజకీయ దిగజారుడు తన మేనన్నారు. గత 5 ఏళ్ల పాలనలో వైసిపి నాయకులు నియోజకవర్గాన్ని అన్ని విధాల దోసుకు తిన్నారు తప్ప అభివృద్ధి ప్రజాసేవలుచేసిన దాఖలాలు లేవన్నారు. రహదారి సదుపాయం సరింగా లేక ఇబ్బంది పడుతున్న గిరిజన గ్రామాలైన మండలం లోని లో దొడ్డి నుండికిండంగి, కిమ్మల్లిగడ్డ, అమ్మిరేకుల, ముర్ల వారి వీధికి బి టి రోడ్లు మంజూరు చేయించిన ఘనత మన ఏజెన్సీ ముద్దు బిడ్డ ఎమ్మెల్యే శిరీష దేవికి దక్కుతుందని పెద్ది రాజు ముక్త కంఠంతో అన్నారు. కార్యక్రమంలో జెట్టి మధు, చెక్క లోవరాజు, అదేపల్లి చిన్నారావు, వెచ్చం లోవరాజు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లోనే
# భూ సమస్యలకు పరిష్కారం
### గొమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి





**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని గొమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి పేర్కొన్నారు. మండలంలోని గొమ్ముకొత్తగూడెం సచివాలయంలో గురువారం జరిగిన రెవిన్యూ సదస్సులో ఎంపీటీసీ పాయం దేవి పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు జనవరి 7వ తేదీ వరకు మండలంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు భూములకు సంబంధించి భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు భూ సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల నమోదు అయిన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై రెవెన్యూ అధికారులు వినతులు తీసుకొని పరిష్కారం చూపుతారని ఎంపిటిసి పాయం దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కారం సుబ్బారావు, వీఆర్ఓ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ వసతి గృహం పరిశీలన



**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఇంటిగ్రేటెడ్ వసతి గృహాన్ని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు ఏలేటి నానిబాబు గురువారం పరిశీలిం చారు. వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఆర్ఓ ప్లాంట్ పని చేయడం లేదని, దానికి మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఆర్ఓ ప్లాంట్ పని చేయకపోవడంతో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వసతి గృహం భవనానికి ఉన్న కిటికీలకు తలుపులు లేకపోవడంతో ఖవిద్యార్థులు దోమల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు సైతం శుభ్రంగా లేవన్నారు. తక్షనమే వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## దూసర పాము, చెరుకుం పాలెం పంచాయతీలలో
# రెవెన్యూ గ్రామ సభలు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి, మండలంలోని దూసర పాము, చెరుకుం పాలెం పంచాయతీలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. గురువారం తహసిల్దార్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో చెరుకుంపాలెం, బోర్నగూడెం గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. అలానేసుబ్బంపాడు, ఎర్రంపాడు గ్రామాలలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ చెల్లయ్యమ్మ ఆధ్వర్యంలోరెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరిగింది. సుబ్బంపాడు గ్రామ సభలో2 దరఖాస్తులు రావడం జరిగిందని ఒకటి ముటేషన్ చేయాలని, మరొకటి పేరు సరి చేయాలని రైతుల నుండి అర్జీలు ఇచ్చినట్లు ఆర్ ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. సర్పంచ్ చిడి శివ , విఆర్వోఆన్నిక శ్రీనివాసు, సర్వేయర్లు రాంబాబు, అప్పన్న రెడ్డి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి
# రూ. 5000 వితరణ
### జమాల్ ఖాన్ సిటీ ట్రస్ట్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా , కూనవరం మండలంలోని పోచవరం కాలనీకి చెందిన గొంది బాబు అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆ కుటుంబానికి గాను తన వంతు సాయంగా 5000 రూపాయలను మృతుని భార్య ముత్తమ్మకు గురువారం ట్రస్ట్ సభ్యులు ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడవెల్లి భాస్కర్, మండల అధ్యక్షులు పరపాటి ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్చంద్, చలికాని ఉమామహేశ్వం రావు, ట్రస్ట్ సభ్యులు శేఖర్ రసూల్ మడకం రామారావు వారి సోమయ్య సేలం వెంకటేష్ కాపుల మహేష్ పల్లంటి రామకృష్ణ సేలం వెంకటేష్ గుర్రం ప్రసాద్ గొంది పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుని ఢీకొని
# ఇద్దరు యువకులు మృతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాత్రి 7.50 గంటల సమయంలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ వాహన వేగాన్ని చోదకుడు అదుపు చేయలేక పోవడంతో రోడ్డు పక్కనే ఉన్న ఓ చెట్టును ప్రమాద వశాత్తూ ఢీకొట్టిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే తనువు చాలించిన దుర్ఘటన ఇది. ఈ దుర్ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వేళంగి సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. శంఖవరం మండలం వేళంగి పంచాయతీ శివారు ప్రాంతం నుంచి బలుం సుబ్రహ్మణ్యం (24), బోడోజు వెంకటరమణ (18) గిరిజన యువకులు మోటార్ సైకిల్ (ఏపి 40 హెచ్.ఎన్ 3394) పై పెదమల్లాపురం వైపుగా అతివేగంగా వెళుతూ వాహన వేగాన్ని సకాలంలో నియంత్రించుకోలేక రోడ్డు పక్కన ఉన్న చెట్టుని బలంగా ఢీకొన్నందున తగిలిన గాయాల వలన అక్కడికక్కడే మరణించారు. ఈ సంఘటనపై గురువారం ఉదయం అన్నవరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీహరిబాబు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే మృతుల, బాధిత కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు.

## చూచిరేవుల గూడెంపంచాయతీ
## అయ్యవారిగూడెం పేసా గ్రామ సభ ఏర్పాటు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం, చూచిదేవుల గూడెం పంచాయతీ నందున్న అయ్యవారు గూడెం పిసా కార్యదర్శిగా పిఎన్ఎం కామ్రేడ్ కన్నయ్య ఉపాధ్యక్షులుగా నూప శేఖర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

## ఎమ్మెల్యే శిరీషదేవిపై ఎమ్మెల్సీ అనంతబాబు
# అనుచిత వ్యాఖ్యలు సరికాదు
### ఎమ్మెల్యేకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేకనే వ్యాఖ్యలు
### ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎటపాక తెలుగు తమ్ముళ్లు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక , ఓర్వలేకనే వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ తమ ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు , అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని , తను ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని , తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఎటపాక తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలుగు యువత మాజీ జిల్లా నాయకులు నలజాల శ్రీకాంత్ , మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్ , మండల ఐ టిడిపి ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబులా హత్యా రాజకీయాలు చేయడం లేదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ఎమ్మెల్యే నియోజకవర్గంలో పనిచేస్తుంటే తాను ఇటువంటి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీలు చేసే సాంప్రదాయం తమ ఎమ్మెల్యేకు లేదని తెలుగు తమ్ముళ్లు దుయ్యబట్టారు. విద్యుత్ చార్జీల విషయంలో అనంత ఉదయ భాస్కర్ మాట్లాడిన మాటలు అర్ధరహితంగా ఉన్నాయన్నారు. గిరిజనులకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 3 విషయంలో , వైసీపీ ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ చార్జీలను పెంచే విధంగా జిఓ ఇచ్చి నేడు ఎమ్మెల్సీ ఇలా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన మొట్టమొదటి ఎమ్మెల్యే శిరీష దేవి అని పేర్కొన్నారు. గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నేనున్నానంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ నిత్యవసరాలు , నగదు అందించిన ఘనత తమ ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తన సొంత వాహనాన్ని అంబులెన్స్ గా మార్చి ప్రజాసేవకు అంకితం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు , ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి చేదోడు వాదోడుగా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రభుత్వం ద్వారా వైద్య సహాయం నిమిత్తం సహాయం అందేలా చూస్తున్నారని తెలిపారు. నెల్లిపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి మోక్షిత అనే బాలిక లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్య సహాయం నిమిత్తం 22 లక్షలు అవసరం కాగా రూ.11 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రోగి కుటుంబ సభ్యులకు అందించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పనితీరు కనబరుస్తున్న ఎమ్మెల్యేపై ఇంటిలిజెన్స్ రిపోర్ట్ వ్యతిరేకంగా ఉందని రంపచోడవరం నియోజకవర్గానికి పార్టీ అధిష్టానం నుండి కొత్త ఇన్చార్జిని నియమిస్తున్నారనే మాటలు ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతున్నారని , ఈ విషయంపై తమ అధినేత చంద్రబాబునాయుడు తనకేమైనా చెప్పారా అంటూ , తన వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే చూపించాలని , అలాగే ఎమ్మెల్యేను కలవడానికి వస్తున్న ప్రజలను ఎమ్మెల్యే సెక్యూరిటీ , వ్యక్తిగత సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని మాట్లాడటం చూస్తుంటే ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తర్వాత ఏం మాట్లాడాలో తెలియక పిచ్చి పట్టి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి చౌకబారు రాజకీయాలు, వ్యాఖ్యలు చేయడం మానకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగు తమ్ముళ్లు హెచ్చరించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో
# వాలంటరీ వ్యవస్థపై చర్చించాలి




**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న వాలంటరీలా సమస్యలు పరిష్కరించాలి వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని చింతూరు ఐటీడీఏ ముందు సిఐటియూ ఆధ్వర్యంలో 26.27.28. తేదీలలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షను సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్. సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్. ఆదివాసి అడ్వకేట్ ఆత్రం నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హాయంలో వాలంటరీ వ్యవస్థని తీసుకొచ్చారు. ఆ వ్యవస్థను తీసుకొచ్చి వాలంటీర్లకు 5000 రూపాయలు ఇచ్చి పని చేయించుకున్నారు. అనేక సంక్షేమ పథకాలు కూడా వాలంటరీల ద్వారా అందించడం జరిగింది. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభలో మేము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు గౌరవేతనంగా పదివేల రూపాయలు అందిస్తాము. వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాము. అని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న కూడా వాలంటరీ మీద ఇప్పుడున్న ముఖ్యమంత్రిగాని ఉపముఖ్యమంత్రి గాని మంత్రులు గాని ఎవ్వరు కూడా వాలంటరీ వ్యవస్థ మీద మాట్లాడిన దాఖలు లేవు. కొంతమంది మంత్రులు మాట్లాడుతూ అసలు వాలంటరీ వ్యవస్థనే లేదని అంటున్నారు అదే మాట ఎన్నికల ప్రచార సభలో ఇప్పుడున్న కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు మరి సభల్లో హామీలు ఇచ్చారు అది కూడా ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లు ఉన్న. వాలంటీర్ సమస్యలు పట్టించుకోరు గాని . ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తిరుపతి లడ్డు కాకినాడ సముద్రంలో షిప్ లో ఉన్న బియ్యం గురించి మాత్రం మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతుంటారు కానీ వాలంటరీలు మాత్రం కనబడట్లేదని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు అందరినీ ఐక్యం చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ వాలంటరీ ఉద్యమం ఏజెన్సీ జిల్లాలోని మొదలైంది భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియూ ఆధ్వర్యంలోనే వాలంటరీ అందర్నీ కూడా కలుపుకొని ముందుకెళ్తామని అన్నారు. వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి మళ్ళీ వీధిలోకి తీసుకోవాలి. బలవంతంగా చేయించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏడు నెలలు పెండింగ్ బకాయిలు చెల్లించాలి. అని అన్నారు.వచ్చే నెల రెండో తేదీన అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి ఆ అసెంబ్లీ సమావేశంలో వాలంటరీ వ్యవస్థ పైన చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చింతూరు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్. సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. ఆదివాసి నాయకులు పోడియం లక్ష్మణరావు. వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొడియన్ జానీ. విలిన నాలుగు మండలాల వాలంటరీ మండల అధ్యక్షులు కార్యదర్శులు. కలుముల మహేష్. సోడి ప్రసాద్. పద్మావతి. శాంతి. కుమార్. జనార్దన్ రెడ్డి. బద్రు. సోడి దుర్గారావు. రామిరెడ్డి. వనరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు వివాహం - మొద్దు నిద్రలో అధికార గణం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మైనర్ బాలికలు వివాహం జరిగిన సంఘటన సంచలన కలిగించింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు యాళ్ళ బూరయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామంలో దొడ్డ గోవింద్ కుమారుడు,వరుడు దొడ్డ మణికంఠ, అదే గ్రామానికి చెందిన చెట్టు నాగేష్ కుమార్తె చిట్టి సత్య కృష్ణ వధువు లా వివాహం ఈ నెల 25వ తేదీన వివాహం జరిగినది. వధువు వరుడు ఇరువురు కుటుంబాలు కొత్త తుంగపాడు గ్రామం కావడం విశేషం. ఇంత వ్యవహారం జరుగుతున్న అంగన్వాడి వ్యవస్థ ఏమి చేస్తున్నదని ప్రజలు విమర్శిస్తున్నారు. మైనర్ బాలిక వివాహాలు జరుగుతుంటే అధికారులు మొద్దు నిద్ర వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాహంపై ప్రభుత్వ అధికారులు కేసు నమోదు చేసి, విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# పురుషోత్తపట్నం ఎంపీ యూపీ పాఠశాలలో రాష్ట్రీయ కౌమార స్వాస్థ్య కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎం.పి.యు. పి స్కూల్ నందు రాష్ట్రీయ కౌమార స్వాత్స్య కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలకు బానిసలు అయిన వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సరైన మార్గంలోకి తీసుకురావాలని డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిందని మరియు యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఎం.రత్నకుమారి ఏఎన్ఎంలు ఆశాలు విద్యార్థులు పాల్గొన్నారు




విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


### పురుషోత్తపట్నం స్థానిక క్రీస్తుసంఘంలో

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు





**సీతానగరం వాయిస్ న్యూస్:** ఏసుక్రీస్తు మాదిరి ప్రపంచానికి ఆదర్శమని ఆయన చూపించిన ప్రేమ, కరుణ ,క్షమాగుణం మానవాళికి ఆదర్శమని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలువబడిన సహోదరులు రాజా (క్రీస్తు సంఘం కొంతమూరు) తెలియజేశారు. తూర్పుగోదావరిజిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం స్థానిక క్రీస్తుసంఘంలోజరిగిన క్రిస్టమస్ వేడుకలో ముఖ్య వక్తగా ఆయన పాల్గొన్నారు. ప్రారంభం ప్రార్ధనతో ప్రారంభమై దేవుని పాటలు పాడుతూ స్తుతించారు. చిన్న పిల్లలతో కంఠత వాక్యాలు చెప్పించారు. యౌవనస్తులు ప్రత్యేకమైన దేవునిపాటలు పాడుచు స్కిట్లు వేశారు. క్రిస్టమస్ అంతా సంతోషంగా కొనసాగింది.

ప్రత్యేక ఆహ్వానితులుగా పిలువబడిన బ్రదర్ రాజాను స్థానిక సేవకులు పి. రత్నరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల పూడి సేవకులు సాల్మన్ రాజు, యౌనస్థులు, స్థానిక సంఘస్తులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్రిస్టమస్ అనంతరం ముగింపు ప్రార్దన మరియు దీవెనలతో ముగిచడం జగింది.

# ఘనంగా పీఎంపీ అరవై రెండో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

## ఆర్కే భరద్వాజ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి- సదస్సులో వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతీ రోజు ప్రజల ఆరోగ్య సంరక్షణలో మానవత్వాన్ని చూపుతూ ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న పీఎంపీలు పాత్ర సమాజంలో చాలా కీలకమని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. గురువారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యం లో పీఎంపీ అరవై రెండో వ్యవస్థాపక దినోత్సవం స్థానిక రెడ్డీస్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణకు పీఎంపీలు అందిస్తున్న కృషి శ్లాఘనీయమని అన్నారు. జిల్లా అడ్మిన్ ఎస్పీ ఎన్ బీ ఎమ్ మురళీమోహన్ హాజరై పల్లెల్లో గ్రామీణ వైద్యుల ఆవశ్యకతను తెలుపుతూ పేదల వైద్యులు గా పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తొలుత రాజేంద్రనగర్ లోని జిల్లా సంఘ కార్యాలయం వద్ద సంఘ వ్యవస్థాపకులు స్వర్గీయ ఆర్కే భరద్వాజ విగ్రహానికి జాతీయ కార్యదర్శి,



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు,జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్డీస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సదస్సులో గౌతమ్ యూరాలజీ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ గౌతమ్ రెడ్డి అధునాతన వైద్య విధానాలపై ప్రసంగించారు. భీమిలికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్ఎల్ రావు మాట్లాడుతూ భారతదేశం లో ఎనభై శాతం మంది గ్రామాల్లో నివాసం ఉండే ప్రజలకు నేటికీ ఎల్లప్పుడూ వైద్య సేవలందించేది పీఎంపీలేనని అన్నారు.

జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ గత అరవై రెండు సంవత్సరాలుగా



ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న పీఎంపీలు వ్యవస్థాపక దినోత్సవాన్ని పండగ లా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు నీతి, నిబద్ధతతో సేవలందిస్తే ప్రజలే మంచి వైద్యులు గా గుర్తిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు మళ్ళ రాంబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పీ దేవానందం, జిల్లా కోశాధికారి పీ చిన్ని,జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్ ఖాన్,గౌరవ అధ్యక్షులు బుద్దిగ అప్పారావు, రాజమండ్రి కార్యదర్శి మట్టా రమేష్ లతో పాటు అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికార్లు అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఈ సదస్సులో హాజరైన వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కారించారు.

# 2024 సంవత్సరానికి జీతెలుగు ఘనమైన వీడ్కోలు

## - వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం,ఈఆదివారం సాయంత్రం 5:30 గంటలకు!




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ మూవీతో వచ్చేస్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరిపోదా శనివారం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే. తల్లికి ఇచ్చిన మాటకోసం సూర్య (నాని) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకొని శనివారం మాత్రం తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సిఐ దయా (ఎస్.జె.సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తుంది. దయాని ఎదుర్కొనేందుకు సూర్యకి పోలీస్ కానిస్టేబుల్ చారులత (ప్రియాంక మోహన్) సహాయపడుతుంది.

అసలు దయాపై సూర్య కోపానికి కారణమేంటి? రాజకీయ నాయకుడు కూర్మానందం (మురళీ శర్మ) ఎలా సమస్యల్లో పడతాడు? అసలు చారులత ఎవరు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే సస్పెన్స్ యాక్షన్ డ్రామా సరిపోదా శనివారం సినిమా చూడాల్సిందే. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంక మోహన్ హీరో హీరో యిన్లుగా నటించగా ఎస్.జె.సూర్య, మురళీశర్మ, సాయికుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీరాజా, అభిరామి, అదితిబాలన్, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీతెలుగు తో కలిసి ఈ ఏడాదిని మీరూ ఘనంగా ముగించేయండి.

# గౌతమి సూపర్ బజార్ స్థల లీజులో వాస్తవాలు తెలుసుకోండి

- రూ 5కోట్లు లంచం ఎలా సాధ్యం
- బురదం జల్లడం ఆపండి
- అధికారం ఉన్నవాళ్లు విచారణ జరిపించాలే తప్ప తీవ్ర నిందలు తగవు
- రాజమండ్రి ప్రజలు ఇలాంటి ఆరోపణలు సహించబోరు
- టిడిపి నేతల విమర్శలపై వైసిపినేత వడ్డి మల్లిఖార్జున ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దేవీచౌక్ సమీపంలో పశువుల ఆసుపత్రి ఎదురుగ గల గౌతమి సూపర్ బజార్ స్థల లీజు విషయంలో అసలు ఏమి జరిగిందో తెలుసుకుని మాట్లాడాలని అధికార టీడీపీ నేతలకు వైసిపి నేత వడ్డి మల్లిఖార్జున ప్రసాద్ సూచించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పై ఏదోరకంగా బురదజల్లాలని చూడడడం, వ్యక్తిత్వం హననం చేస్తూ కరపత్రాలు వేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. గౌతమి సూపర్ బజార్ స్థలం లీజులో భరత్ రామ్ కు 5కోట్లు ముట్టజెప్పినట్లు, పెద్ద స్కామ్ జరిగినట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించడం, దీన్ని ఖండిస్తూ దమ్ముంటే నిరూపించాలని భరత్ సవాల్ చేయడం, ఆతర్వాత నుంచి ఇరుపార్టీల శ్రేణులు మీడియా సమావేశాలు పెట్టి ఆరోపణలు, ప్రత్యారోపణలు సాగిస్తున్న నేపథ్యంలో మల్లికార్జున ప్రసాద్ మోరంపూడి లోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వాస్తవాలేమిటో ప్రజలకు తెలియజేప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ బజార్ వ్యవహారంలో వస్తున్న ఆరోపణలు విచిత్రంగా ఉన్నాయన్నారు. సహకార శాఖ పరిధిలో గల సూపర్ బజార్ కి ప్రసాదుల హరనాధ్ చైర్మన్ గా ఉన్న సమయంలో సదరు ఖాళీ స్థలాన్ని లీజుకి ఇస్తే కొంత ఆదాయం సంస్థకు వస్తుందని కమిటీ నిర్ణయించి , టెండర్లు పిలిచారని, ఇందుకు 5లక్షల రూపాయలు ఈ ఎండి నిర్ణయించారని మల్లికార్జున ప్రసాద్ చెప్పారు. ఆరుగురు కాంట్రాక్టర్లు టెండర్లు వేయడంతో ఎక్కువ కోట్ చేసిన కోనసీమకు చెందిన వ్యక్తి నుంచి 5లక్షల రూపాయలు ఈ ఎండిని నాన్ రిఫండబుల్ డిపాజిట్ గా తీసుకుని, నెలకు 52వేల రూపాయలకు లీజుకి ఇచ్చారని ఆయన తెలిపారు. అయితే ఆరునెలలయినా అక్కడ ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో సహకార శాఖ డి ఆర్ పిలిచి, కార్యకలాపాలు నిరవంచడం లేదు సరికదా, అద్దెలు కూడా కట్టడం లేదని అడగడం, పెట్టుబడి తదితర ఇబ్బందులను కాంట్రాక్టర్ వివరిస్తూ, అక్కడ కార్యకలాపాలు నిర్వహించడం తనవల్ల కాదని చెప్పడంతో , డిఆర్ చొరవ తీసుకుని లోపాయికారిగా మరో వ్యక్తికి సబ్ లీజికి దాఖలు పరిచారని మల్లికార్జున ప్రసాద్ వివరించారు. అక్కడ బోరు వేయడానికి లీజుదారు ప్రయత్నిస్తే, టిడిపి అడ్డుకోవడమే కాకుండా, మార్గాని భరత్ కి ఐదు లక్షలు ఇచ్చారని, టీడీపీ వాళ్లకు కూడా 40లక్షలు ఇవ్వజూపారని కొత్తగ తెరమీదికి తెచ్చారని ఆయన అన్నారు. దీనిపై ప్రెస్ మీట్లు పెట్టి పదేపదే చెప్పడంతో అసలు ఏమి జరిగిందో అనేది ప్రజలకు తెలియడం లేదని ఆయన అన్నారు. సూపర్ బజార్ కి చెందిన స్థలం 400గజాల పైచిలుకు ఉండగా, అందులో 2023లోనే రోడ్డు విస్తరణలో కొంతస్థలం పోగా 370గజాలు మిగిలిందని, దేవీచౌక్ లో ఉన్న మార్కెట్ విలువ ప్రకారం ఆ స్థలం మూడు కోట్ల 70లక్షలు మాత్రమే ఖరీదు చేస్తుందని, మల్లికార్జున ప్రసాద్ అన్నారు. అయితే ఐదు కోట్లు లంచం తీసుకున్నారని ఆరోపించడంలో వాస్తవం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే దేవీచౌక్ లో చాలామంది వ్యాపారాలు వ్యాపారం సాగక నెట్టుకొస్తున్నారని, అలాంటపుడు ఐదు కోట్లు లంచం ఇచ్చేసి, నెలకు 52వేలు అద్దె కట్టేసి, ఎలా వ్యాపారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిత్వ హననం చేయడం, భరత్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూడటం తగదని ఆయన అన్నారు. యువకుడైన భరత్ ఎంపీగా సమర్థవంతంగా పార్లమెంట్ లో వ్యవహరించి, అందరి మన్ననలు పొందాడని,



రాజమండ్రిని అభివృద్ధి చేయడానికి శ్రమించాడని ఆయన స్పష్టంచేశారు. అలాంటి వ్యక్తిపై అదేపనిగా బురద జల్లుతూ, అవినీతి పరునిగా పేర్కొనడం దారుణమని ఆయన అన్నారు. గతంలో వడ్డి వీరభద్రరావు ఎమ్మెల్యేగా చేసారని, ఎప్పుడూ ఇలాంటి విమర్శలు చేయలేదని, అందరినీ కలుపుకుని వెళ్లిన విషయం తెల్సిందేనని, ముఖ్యంగా జక్కంపూడి రామమోహన్ రావు తో రాజకీయ వైరుధ్యం ఉన్నప్పటికీ ఇలాంటి తీవ్ర ఆరోపణలు చేయలేదని ఆయన అన్నారు.

అలాగే ఈ రాజమండ్రిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఉండవల్లి అరుణకుమార్ రౌతు సూర్యప్రకాశరావు వంటివాళ్ళు చట్టసభలకు ఎన్నికై తమస్థాయిలో అభివృద్ధి చేస్తూ, అందరినీ కలుపు కుపో యేలా వ్యవహరించారు తప్ప ఇలాంటి తీవ్ర ఆరోపణలతో బురదజల్లడం చేయలేదని మల్లికార్జున ప్రసాద్ అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, ఒకవేళ అవినీతి జరిగిందని భావిస్తే, అధికారంలో ఉన్నవాళ్లు విచారణ జరిపించి, తప్పు ఉంటె చర్యలు తీసుకోవాలే గానీ, నిరాధార ఆరోపణలతో నిందలు వేయడం మంచిదికాదని ఆయన సూచించారు. రాజమండ్రి ప్రజలు కూడా ఇలాంటి విమర్శలు సహించబోరని ఆయన అన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న విద్యుత్ చార్జీలు

- నేడు కరెంటు చార్జీల బాదుడుపై పోరుబాట
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: కూటమి ప్రభుత్వ ఏర్పడి 6 నెలల కాలంగా పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వెయస్సార్ సీపీ పోరుబాట నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం మార్గాని ఎస్టేట్స్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య మధ్య తరగతి వ్యాపారస్తులు కరెంట్ చార్జీలు పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గడిచిన ఆరు నెలల కాలంగా కూటమి ప్రభుత్వం వ్యాపారులపైందని విమర్శించారు. దీపావళి క్రిస్మస్ న్యూ ఇయర్ సంక్రాంతి పండుగ వస్తున్న ప్రజలలోను వ్యాపారం లోని సంతోషం లేదని అన్నారు. మంచి చేస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పలు ఇబ్బందులు సృష్టిస్తున్నారని వివరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చిన చంద్రబాబు వేల కోట్లు కరెంటు బిల్లులు బాదుతున్నరని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పై నిరసన గా ఊరు బాట




చేపట్టామని తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయాల వద్ద ప్రజల తరపున నిరసన కార్యక్రమాలు నిర్వహిం చడంతోపాటు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి కరెంటు చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. తక్షణమే గృహ వినియోగదారులపై 15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని కోరారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఎస్సీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తరఫున పోరాటం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలపాలని పిలుపు నిచ్చారు.

## ఇన్నమూరి దీపుకు మాజీ ఎంపీ భరత్ రామ్ పదవి ఇస్తే కానీ దిక్కులేదు

### - పులి సాగర్ ఘాటు విమర్శ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ మార్గానీ భరత్ రామ్ పదవి ఇస్తే కానీ ఇన్నమూరి దీపుకు దిక్కులేదని పులి సాగర్ అన్నారు. ఏ విధమైన గుర్తింపు లేని వ్యక్తి మాజీ ఎంపీ తో పోటీ చేసేందుకు ఎలా సరిపోతారని ప్రశ్నించారు. మీవార్డులో పోటీ చేస్తే గెలవగలరా..?అసలు మీ వార్డు ప్రజలుకు మీరు తెలుసా అని అన్నారు. ఎవరో రాసిన స్క్రిప్టును మీరు చదువుతున్నట్లు ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. ఇన్నమూరి దీపు ఆయనకు తగిన స్థాయి వ్యక్తితో పోటీ చేయాలని హితవు పలికారు. ఫైనాన్స్ వ్యాపారం చేసే మీరు ప్రజలపై ఏ విధమైన ఓటీలు వేసి డబ్బులు సంపాదిస్తున్నారో తమకు తెలుసుకొని అన్నారు. గోమాంసం రవాణాపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గోమాంసం రవాణా చేస్తున్న మూడు కంటేనర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారని అన్నారు. క్రిస్టియన్ అయిన చాపల చిన్నరాజుకు ఎస్సీ ఎస్టీ విభాగం పదవి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పై బురదజల్లే ప్రకటనలు ఆపకపోతే తమ వద్ద ఉన్న ఆధారాలు అన్నీ బయటపెడతామని హెచ్చరించారు.

## బొమ్మూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం,రూరల్ బొమ్మూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దైవజనులు ఇజ్రాయిల్ రాజు దంపతులు,గ్రామ నాయకులు కామిని ప్రసాద్ చౌదరి,కామిని భాస్కర్ చౌదరి, మజ్జి పద్మ, పలివేల సత్యనారాయణ, ఉండవల్లి సతీష్, మరడాపు రాంబాబు, కంచర్ల లక్ష్మి, జెసి చర్చ్ సంఘస్తులు పేట పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మానవ జాతి పాపాలను తొలగించడానికి ఏసుక్రీస్తు మానవ రూపంలో భూమిపైకి వచ్చిన రోజున క్రిస్మస్ వేడుకలను మనమంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు. సాటి మనుషులనే కాక ఈ ప్రపంచంలో ఉన్న అన్ని ప్రాణుల పట్ల కరుణ, దయ, మానవత్వం కలిగి ఉండాలని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ని సత్కరించారు.




# అధికారం ఎక్కడుంటే అక్కడ ఊసరవెల్లిలా రంగులు మార్చే దీపు

- భరత్ రామ్ ను విమర్శించే స్థాయి ఇన్నమూరి దీపుకు లేదు
- వైసిపి మహిళ నాయకురాలు అనుయాదవ్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను విమర్శించే స్థాయి టిడిపి నాయకుడు ఇన్నమూరి దీపుకు లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అను యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరం మార్గాని ఎస్టేట్లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తండ్రి పై కేసు పెట్టి మార్గాన్ని భరత్ రామ్ పంచన చేరిన ఇన్నమూరి దీపు ఊసరవెల్లిలా రంగులు మారుస్తాడని అనుకోలేదని అన్నారు. భరత్ రామ్ చెంతకు చేరిన సమయంలో ఆయన వెంట ఉంటానని ప్రజాసేవ చేస్తూ రాణిస్తానని అనడంతో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఇన్నమూరి దీపును చేరదీసి ఉమా మార్కండేయ స్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఇచ్చారని అన్నారు. అయితే ఇన్నమూరి దీపు పాలు పోసిన చేతినే కాటు వేసిన చందంగా మాజీ ఎంపీ మార్గానీ భరత్ రామ్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ తో పోటీ చేస్తారని అనడం తగదని అన్నారు. తన స్థాయి వ్యక్తితో ఆయన పోటీ



చేయాలని సూచించారు. గత ఎన్నికలలో ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా పోటీ చేశారు అని ఆయనతో పోటీ చేయవచ్చు కదా అని దీపును ప్రశ్నించారు. భరత్ రామ్ ప్రజల మనిషిని ఆయన పాలనలో రాజమండ్రి సర్వతో ముఖాభివృద్ధి సాధించిందని అన్నారు. ఆయనపై బురద జల్లేందుకే టీడీపీ నాయకులు చోటా మోటా నాయకులతో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాత తండ్రి పేర్లు చెప్పి భరత్ రామ్ అధికారంలోకి రాలేదని దానిని టిడిపి నాయకులు గ్రహించాలని కోరారు.

ఆకాశమంత వ్యక్తిత్వం ఉన్న భరత్ రామ్ పై ఇసుక రేణువు అంత కూడా లేని ఇన్నమూరి దీపు విమర్శలు చేయడం తగదని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల్లు అనంతలక్ష్మి, కృష్ణవేణి, సుధారెడ్డి, అనురాధ, కొండ సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

GENERAL NEWS

శుక్రవారం/26/డిసెంబర్/2024
www.viswamvoice.com







## సంక్రాంతి సెలవులపై
# ఏపీ ప్రభుత్వం క్లారిటీ

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు జనవరి 10నుంచి 19వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని SCERT డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2024-25విద్యా క్యాలెండర్ ప్రకారమే సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో స్కూళ్లకు స్థానికంగా సెలవులు ఇచ్చినందున ఈసారి 11-15 లేదా 12%-%16 తేదీల్లో సంక్రాంతి సెలవులు ఉంటాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. సోషల్మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.



## ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాలకు
# కీలక ఆదేశాలు..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు రోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ప్రభుత్వం ఆదేశించింది. బయోమెట్రిక్ ఆధారిత వేతన బిల్లులనే నమోదు చేయాలని అధికారులకు సూచించింది.

అలాగే ఇటీవల విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్- 2047 ఫ్రేమ్ వర్క్ బాధ్యతల్లోనూ పాలుపంచుకోవాలని పేర్కొంది. దీనిపై సీఎం ప్రతి శుక్రవారం నిర్వహించే సమీక్షలో RTGS తోపాటు గ్రామ, వార్డు సచివాలయ శాఖ అధికారులు కూడా పాల్గొనాలని తెలిపింది..!!

## విక్టరీ వెంకటేష్,డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా
# కాకినాడలో సంక్రాంతి సంబరాలకు వచ్చేస్తున్నాం'
### - జీతెలుగు ప్రత్యేక కార్యక్రమం ఈ శనివారం 3గంటలకు




**కాకినాడ,విశ్వం వాయిస్ న్యూస్:** నిరంతరం వినోద కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు రెండు రాష్ట్రాల్లోని ముఖ్యపట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బుల్లితెర అభిమానులను పలకరిస్తోంది. ఈ ఏడాది వరుస ఈవెంట్లతో అలరించిన జీ తెలుగు 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. తెలుగువారి పెద్ద పండగైన సంక్రాంతిని మరింత సంబరంగా జరుపుకునేందుకు మన కాకినాడకు వచ్చేస్తోంది. హీరో విక్టరీ వెంకటేష్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ముఖ్య అతిథులుగా సంక్రాంతి స్పెషల్ ఈవెంట్ 'సంక్రాంతి సంబరాలకు వచ్చేస్తున్నాం' అంటూ కాకినాడ లో సంక్రాంతి సంబరాలు చేయనుంది జీ తెలుగు. 'సంక్రాంతికి వచ్చేస్తున్నాం' మూవీ టీమ్ సందడి చేయనున్న జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం 'సంక్రాంతి సంబరాలకి వచ్చేస్తున్నాం' డిసెంబర్ 28 శనివారం 3 గంటలకు.. మన కాకినాడలో! కాకినాడలోని పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ వేదికగా జీ తెలుగు సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. బుల్లితెర అభిమానుల సందడితో కోలాహలంగా జరగనున్న ఈ కార్యక్రమానికి యాంకర్ రవి వ్యాఖ్యాత గా వ్యవహరించ నుండగా జీ తెలుగు సీరియల్స్ నటీనటులు సందడి చేయనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 'సంక్రాంతికి వచ్చేస్తున్నాం 'మూవీ టీమ్ కూడా పాల్గొని అభిమానులను అలరించనుంది.

హీరో విక్టరీ వెంకటేష్,డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరితోపాటు సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్, ఆమని, శ్రీలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. బుల్లితెరపై నటనతో అలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి సంక్రాంతి జరుపుకునేందుకు మన కాకినాడ వచ్చేస్తున్నారు. మరి మీరూ జీ తెలుగు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని మీ అభిమాన తారలను నేరుగా పలకరించే అవకాశం పొందండి.

## నేడు రాష్ట్రంలో
# విద్యుత్ చార్జీలు పెంపుపై వైసీపీ పోరుబాట

- నిరసనకు సంబంధించిన పోస్టర్ విడుదల...
- జిల్లా వ్యాప్తంగా నిరసనలకు వైసిపి శ్రేణులకు పిలుపు
- మాజీ మంత్రి వేణు, జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతుందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు విద్యుత్ చార్జీలు పెంపుపై వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్లను గురువారం సాయంత్రం రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నివాసంలో పార్టీ శ్రేణుల సమక్షంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు వేణు,జక్కంపూడి రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. అందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 7 నియోజకవర్గాలలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని పార్టీకి సంబంధించిన శ్రేణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నిరసనలు తెలియ జేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి ప్రజలను దగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాజానగరం నియోజక వర్గంలో 27వ తేదీన చేపట్టే నిరసన కార్యక్రమం రాజానగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో నిరసన ర్యాలీగా బయలుదేరి విద్యుత్ ఆఫీసులో ఉన్న అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, నందేపు శ్రీనివాస్, ఆడపా అనిల్, ఇసుకపల్లి శ్రీనివాస్, మేడబోయిన సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి క్రీస్తు బోధనలు
# మార్గదర్శకం కావాలి : జక్కంపూడి
### - కంటే ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం కావాలని, సాటిమానవుని పట్ల ప్రేమ ఆదరణ కలిగి ఉండాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. గురువారం బూరుగుపూడిలో వైయస్సార్సీపి జిల్లావ్యవసాయ సలహామండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ స్వగృహంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు రాజా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకు కట్ చేసి, క్రీస్తుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణయోగం కావాలని, ప్రతి ఒక్కరు సాటిమానవుల పట్ల ప్రేమ, ఆదరణ కలిగి ఉండాలని తనకున్నదానిలో ఇతరులకు సహాయం చేయాలన్నారు.

ప్రతి ఒక్కరు దేవుని సేవకు నిమగ్నం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కంటే సత్తిబాబు, జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, నక్కా రాంబాబు, అడపా కనకరాజు, గణేశుల పోశయ్య, చాటపర్తి దుర్గారావు, బొరుసు బద్రి, ఏడిద పండు, పెన్నాడ త్రిమూర్తులు, పెనుగుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగా కు ఘన నివాళిలు అర్పించిన మేడా శ్రీనివాస్




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ స్థానిక ప్రెస్ క్లబ్ లో వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి సభలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆయనకు ఘన నివాళిలు అర్పించారు. మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ వంగవీటి జీవించినన్నాళ్ళు కులం మతాలకు అతీతంగా భాదితులకు అండగా నిలిచిన వ్యకి స్వర్గీయ వంగవీటి అని , ఆనాడు నేను విద్యార్థి ధశలో వున్న సమయంలో యూనివర్సిల్ స్టూడెంట్స్ కింగ్ డమ్ (యు ఎస్ కె)అధ్యక్షుడుగా కొనసాగిన నాకు విద్యార్థుల సమస్యలపై ఆనాడు నాకు ఎంతగానో అండగా నిలిచి వెన్నుతట్టి ప్రోత్సహించిన మహా వీరుడు వంగవీటి అని నేడు గుర్తు చేసుకోవటం ఎంతో ఆనందంగా వుందని మేడా ఉద్విగ్నంగా గుర్తు చేసుకున్నారు. ఇప్పటికి వంగవీటి ని ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి, మేడా మహా మిత్రమండలి స్మరించు కుంటు అనేక ప్రజా హిత కార్యక్రమాలు జరుపు తుంటా మని మేడా శ్రీనివాస్ తెలిపారు . కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు ను పెట్టే దిశగా విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు కృషి చేస్తున్నట్టుగా తెలిపిన ఆయనకు మేడా శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగ్గా జరిపిన రాష్ట్ర ఐక్య కాపునాడు అధ్యక్షులు బేతు రామ్మోహన్ రావు సేవలను మేడా శ్రీనివాస్ ప్రత్యేకంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జయబాబు, వేల్పురి శ్రీనివాస్, గిద్దా శ్రీనివాస్, ప్రముఖులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై 'సెల్‌ఫోన్' దెబ్బ


**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** అరచేతిలో ఇమిడే విజ్ఞాన సర్వస్వం 'స్మార్ట్ ఫోన్'. బాల్యాన్ని అధఃపాతాళానికి తొక్కుతున్నదీ ఇదే స్మార్ట్ ఫోన్. పదేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్ ఎక్కువ ఉపయోగిస్తున్న బాల బాలికలు సగం మంది యుక్తవయసుకు వచ్చేసరికి వివిధ రకాల మానసిక రుగ్మతల బారినపడుతున్నారు. వి ద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచి వేస్తోంది. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగు తుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెట్లను చేతికిస్తే భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా అనంతరం పిల్లల అలవాట్లు, మానసిక ప్రవర్తనల్లో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. పాఠశాలలు దీర్ఘకాలం మూతపడటంతో టివి, ట్యాబ్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్, ఆన్‌లైన్ గేమ్‌షోలు వారికి వినోద సాధనాలు, కాలక్షేప వేదికలుగా మారాయి. కొంతమంది పిల్లలు వినోదం మాటున అశ్లీల, హింసాత్మక దృశ్యాలు చూడటం ద్వారా దారి తప్పుతున్నారు. వీటన్నింటి ప్రభావంతో బాలల్లో దూకుడు, అవాంఛనీయ నిర్ణయాలు, అసంకల్పిత ఆలోచనలు మితిమీరుతున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగి, నేరస్థులుగా మారుతున్నారు. కన్నతల్లిని హతమార్చడం, యువకుడిని ముగ్గురు పిల్లలు కలిసి చంపడం, ఓ బాలుడి ఆత్మహత్య, మతిస్థిమితం కోల్పోవడం, దొంగతనానికి పాల్పడటం వంటి సంఘటనల వెనుక ప్రధాన సూత్రధారి స్మార్ట్ ఫోన్. బాల్యంలోనే స్మార్ట్ ఫోన్‌ను అందుకున్నవారు, యుక్త వయసుకు వచ్చాక ఆత్మహత్య ఆలోచనలు పెరగడం, ఇతరుల పట్ల దూకుడుగా వ్యవహరించడం, వాస్తవికత నుంచి దూరంగా పలు రకాల భ్రాంతులకు గురికావడం వంటి సంఘటనలు ఏయేటి కాయేడు పెరుగుతున్నట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడించింది. మన దేశంతో సహా 40 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేటతెల్లమయ్యాయి. ఊహ తెలియని ఆరేళ్ల వయసులోనే బాలికలు స్మార్ట్ ఫోన్‌ను వినియోగించడం ప్రారంభించిన 74%




మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇక పదేళ్ల వయసులో మొదటి స్మార్ట్ ఫోన్ అందుకున్నవారిలో 61% మంది, పదిహేనేళ్లకు వాడటం మొదటిపెట్టినవారిలో 52% మంది మానసిక దుష్ప్రభావాలకు లోనయినట్లు గుర్తించారు. ఇక బాలుర విషయానికొస్తే, ఈ ప్రభావం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, ఆరేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్‌ను వాడటం మొదలుపెట్టిన వారిలో 42%, 18 ఏళ్లలో ఇది 36% ఉంది. స్మార్ట్‌ఫోన్ విప్లవానికి ముందు పిల్లలు చాలా సమయం కుటుంబంతో, స్నేహితులతో గడిపేవారు. ఇప్పుడీ పరిస్థితి లేదు. సమాజంలో తమ భాగస్వామ్యానికి తగినట్లుగా సాధన లేకపోవడం, తోటివారితో కలవకపోవడంతో ప్రవర్తన తీరు సంక్లిష్టంగా మారుతోంది. డిజిటల్ ఉపకరణాలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, గేమ్‌షోలు, వెబ్ సిరీస్ తదితరాలకు బానిసలుగా మారుతుండటంతో పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. వారు నేరస్థులుగా మారడానికి కారణమవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. 13 ఏళ్ల వయస్సు నుంచే పిల్లలు సొంతంగా సెల్ ఫోన్ కొనుక్కుంటున్నారని, 917 ఏళ్ల వయసు పిల్లల్లో 30% మేరకు సొంత ఫోన్లు ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) అధ్యయనం తేల్చింది. ఈ వయసు పిల్లల్లో 43% ఇన్‌స్టాగ్రామ్, 37%పైగా ఫేస్‌బుక్ ఖాతాలు కలిగి ఉన్నారని గుర్తించింది. 810 వయసు పిల్లలు సగటున రోజుకు ఎనిమిది గంటలు, కౌమర దశ చిన్నారులు 11 గంటల దాకా ఎలక్ట్రానిక్ తెరలతో గడుపుతున్నట్లు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తెలిపింది. టీనేజ్ పిల్లల్లో ఇదివరకు ఏడు నుంచి ఎనిమిది శాతం మధ్య ఉన్న మానసిక సమస్యలు కరోనా అనంతరం 15 శాతానికి పెరిగినట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) పరిశీలనలో తేలింది. ఇందుకు భిన్నంగా పీయర్సన్స్ గ్లోబల్ లెర్నర్స్ సంస్థ చేపట్టిన సర్వే ఉంది. చిన్నారుల మానసిక ఆరోగ్యానికి సామాజిక మాధ్యమాలు, వీడియో గేమ్స్‌లు దోహదం చేస్తున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వీడియో గేమ్స్‌లతో మంచి జరుగుతుందని 40% మంది, సామాజిక మాధ్యమాలతో మానసికంగా ఎదుగుతారని 30% మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ విద్యాబోధన పట్ల కూడా 27% మంది తల్లిదండ్రులు సానుకూలత వ్యక్తపరిచారు. పాఠశాలల్లో తమ పిల్లలకు, సిబ్బందికి ఉచితంగా మానసిక ఆరోగ్య సేవలను అందించాలని ప్రపంచవ్యాప్తంగా 92% మంది తల్లిదండ్రులు భావించారు. ప్రాథమిక విద్యా దశలోనే ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని 53% మంది తల్లిదండ్రులు అనుకుంటున్నారని సర్వే తెలిపింది. తమ పిల్లల మానసిక ఆరోగ్య సంబంధ విషయాల గురించి ఉపాధ్యాయులు తమతో చర్చిస్తుంటారని 26% మంది తెలిపారు. కొత్త కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్న ఆధునిక సమాజం, అదే స్థాయిలో మనుషులకు సవాల్ విసురుతున్నాయి. సెల్ ఫోన్ చెరలో నేడు పిల్లలు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కలిగించే విషయం. చేతిలో పాఠ్యపుస్తకం ఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరింది.

జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్ ఫోన్‌పై దృష్టి పెట్టి విలువైన సమయం వృథా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించడం, ఆందోళన కలగటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు తద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంది. అంతేకాక 'నోమోఫోబియా' అనే మానసిక వ్యాధికి గురవుతున్నారని వైద్యులు సూచించటం ఆలోచించాల్సిన విషయం. మనిషి జీవితంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించే 'టీనేజ్' దశ లో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఉండాలి. శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే సెల్‌ఫోన్ పట్ల జాగరూకత లేకపోతే భవిష్యత్తుకు విఘాతం కలిగే అవకాశముంటుందని గుర్తించాలి.

## సీతానగరంలో జి ఎస్ కె ఫార్మసీ ప్రోత్సాహంతో
# సేవా మూబ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం బస్టాండ్ ఎదురుగా గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ జి యస్ కె ఫార్మసీ ప్రోత్సాహంతో సేవామూబ్ అనే సంస్థ నిర్వహించిన మెడికల్ క్యాంపుకు అనూహ్య స్పందన లభించింది. ఆ సంస్థ కో ఆర్డినేటర్ సనపల సూర్య సాయి కుమార్ మాట్లాడుతూ సేవామూబ్ అనే సంస్థ రాజమహేంద్రవరం శ్యామల థియేటర్ వెనుక వైపున ప్రధాన కార్యాలయం ఉందని అన్నారు. గత 15 సంవత్సరాలుగా ఎస్ ఆర్ ట్రస్ట్ హాస్పిటల్ ఎన్ జీ వో సేవ సంస్థ ద్వారా పలు మండలాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి బ్లడ్ టెస్ట్ లు,బీపీ,షుగర్ టెస్ట్ లు ఉచితంగానే చేసి,ఉచితంగానే మందులను అందించడం జరుగుతుందని అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క మెడికల్ క్యాంపుకు సుమారు 25 వేల రూపాయలు మందులను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో వచ్చిన వైద్య బృందం 120 మంది స్థానిక ప్రజలు పాల్గొనగా వారికి ఉచితంగా టెస్టులు జరిపి మందులను ఉచితంగా అందించడం జరిగిందని అన్నారు. సేవామూబ్ అనే సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా కూడా మరెన్నో సేవా కార్యక్రమాలను ఈ సంస్థ అందిస్తుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో డాక్టర్ పొన్నాల చైతు, స్టాఫ్ నర్స్ బెండపూడి కరుణ శ్రీ,హెల్పర్ ఎస్ సతీష్,మండల ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగమ్మాయి
# సూపర్ లుక్స్



తెలుగమ్మాయి, హీరోయిన్ రమ్య పసుపులేటి.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. తెలుగమ్మాయి, హీరోయిన్ రమ్య పసుపులేటి.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. గ్లామర్ గేట్లు ఎత్తేసిన ముద్దుగుమ్మ.. అదిరిపోయేలా స్కిన్ షో చేస్తున్నారని చెప్పాలి. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసే ఆమె.. రోజురోజుకు తన ఎ. ా ల ో వ ం ్ ్ స పెంచుకుంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో రమ్య అందాల ఆరబోత మామూలుగా ఉండదు. చూస్తే.. అలా చూసుకుంటూ ఉండిపోవాల్సిందే. అంతలా తన గ్లామర్ తో మైమరపిస్తున్నారు అమ్మడు. వరుస ఫోటో షూట్స్ తో కుర్రకారును తెగ ఆకట్టుకుంటున్నారు. అలా లేటెస్ట్ గా కొత్త పిక్స్ షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. సింపుల్ మేకప్ తో ఉన్న రమ్య.. మూడు సెల్ఫీలు పోస్ట్ చేశారు. ఒక్కో పిక్ వేరే లెవెల్. ఆ చూపుకే ఫ్లాట్ అయ్యామని నెటిజన్లు చెబుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని అంటున్నారు. పిక్స్ సెగలు రేపేలా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ.. అందాన్ని పొగుడుతూ రమ్యను ఆకాశానికేత్తేస్తున్నారు. కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. అయితే బాలనటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రమ్య పసుపులేటి.. అనేక యాడ్స్ లో కనిపించారు. పంచాక్షరి, మహేష్ బాబు స్పైడర్ సినిమాల్లో యాక్ట్ చేశారు. ఆ తర్వాత యాక్టింగ్ ఆపేసిన ఆమె.. ఎడ్యుకేషన్ పై ఫోకస్ పెట్టారు. అనంతరం మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. హుషారు సినిమాతో హీరోయిన్ గా మారారు. డెబ్యూ మూవీతో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఫస్ట్ ర్యాంక్ రాజులో కనిపించిన రమ్య.. మోస్తరు హిట్ అందుకున్నారు. మైల్స్ ఆఫ్ లవ్ లో యాక్ట్ చేసిన అమ్మడు.. శ్రీకాంత్ లీడ్ రోల్ చేసిన చదరంగం వెబ్ సిరీస్ తో పాటు వివిధ సిరీస్ ల్లో మెప్పించారు. రీసెంట్ గా రావు రమేష్, ఇంద్రజ జంటగా తెరకెక్కిన మారుతీ నగర్ సుబ్రమణ్యంలో నటించే ఛాన్స్ అందుకున్నారు రమ్య.

# యాభై దాటినా వన్నెతరగని అందం



ఆదమరిచి కెమెరా ముందు ఉత్తమ నటి తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. జాతీయ ఉత్తమ నటిగా ఆమె సుప్రసిద్ధురాలు. కెరీర్‌లో ఎన్నో ఫైనెస్ట్ పెర్ఫామెన్స్‌తో ప్రజల హృదయాల్లో నిలిచారు. 53 వయసులోను బిజీ నటి. ఏజ్‌లెస్ బ్యూటీగా నేటితరంతో పోటీపడుతూ దూసుకెళుతోంది. సోషల్ మీడియాల్లోను ఫోటోషూట్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. చెప్పులు గిరాటేసి.. సోఫాలో ఆదమరిచి కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లాక్ ఫ్రాక్ ధరించి కెమెరా ముందు రెచ్చిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం అవసరం లేదు. నటి టబు రకరకాల భంగిమలతో ఫోజులివ్వగా, కెమెరా ఫ్లాష్‌లు మెరిసాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. 53ఏళ్ల వెటరన్ నటి టబు తన కెరీర్ ఆద్యంతం ప్రయోగాత్మక పాత్రల్లో నటించి మెప్పించారు. ఇటీవల క్రూ చిత్రంలో ఎయిర్ హోస్టెస్ గా గ్లామరస్ పాత్రలో ఆకట్టుకున్న టబు, ఆంగ్ల వెబ్ సిరీస్ డూన్: ప్రొఫెసీలో అద్భుత నటనతో అలరించారని ప్రశంసలు అందుకుంటున్నారు. నటిగా సుదీర్ఘమైన అను భవాన్ని ఉపయోగించి డూన్ చిత్రంలో నన్ పాత్రలో నటించిందని ప్రశంసలు కురుస్తు న్నాయి. వ రి ప్రా ర్ణ మై న నటప్రతిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుందని అమెరికా ప్రజలు, ఎన్నారైలు ప్ర శంసి స్తు న్నా రు. డూన్‌లో కీలక పాత్రధారి ఎమిలీ వాట్సన్ టబును ప్రశంసిస్తూ.. నిజమైన నిధి అని వ్యాఖ్యానించారు. టబుతో కలిసి పనిచేయడం చాలా అందమైన అనుభవం. ఆమె నిజమైన నిధి.. చాలా అందమైన ఉదారమైన వ్యక్తి.. అద్భుతమైన నటి.. మేం కలిసి కొంత నాణ్యమైన సమయాన్ని గడిపాము అని ఎమిలీ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. తాము కలిసి విందు వినోదాల్లో మునిగి తేలామని కూడా తెలి పారు.

## సస్పెన్షన్ సమయంలో
# టోర్నీలు ఎలా ఆడింది?



డోప్ టెస్ట్‌కు తన వివరాలు తెలియజేయని స్టార్ అథ్లెట్ హిమా దాస్‌పై జాతీయ డోపింగ్ నియంత్రణ (నాడా) సంస్థ క్రమశిక్షణ కమిటీ 16 నెలల సస్పెన్షన్ ధించింది...సస్పెన్షన్ సమయంలో టోర్నీలు ఎలా ఆడిం ది?స్ప్రింటర్ హిమాదాసపై వివాదం న్యూఢిల్లీ: డోప్ టెస్ట్‌కు తన వివరాలు తెలియజేయని స్టార్ అథ్లెట్ హిమా దాస్‌పై జాతీయ డోపింగ్ నియంత్రణ (నాడా) సంస్థ క్రమశిక్షణ కమిటీ 16 నెలల సస్పెన్షన్ విధించింది. అయితే సస్పెన్షన్ సమయంలో ఆమె పోటీలలో పాల్గొనడం దుమారం రేపుతోంది. హిమపై విధించిన సస్పెన్షన్ జూలై 23, 2023 నుంచి అమలులోకి వచ్చింది. 16 నెలల శిక్ష గత నెల 21 తేదీతో పూర్తయింది. అంటే ఆ మరుసటి రోజునుంచే టోర్నీలలో పాల్గొనేందుకు దాస్ అర్హురాలు. కానీ ఆమె గత ఏప్రిల్‌లో బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్‌ప్రీతోపాటు జూన్‌లో పంచకులలో జరిగిన జాతీయ అంతర్రాష్ట్ర టోర్నీలలో పాల్గొనడం గమనార్హం. ఈనేపథ్యంలో నాడా సస్పెన్షన్‌కు విలువేమిటనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ప్రస్తుతం తిరువనంతపురంలో శిక్షణలో పాల్గొంటున్న హిమాదాసను వివరణ కోరితే స్పందించేందుకు ఆమె నిరాకరించింది.

# రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్ టెంపరర్లీ సేఫ్




బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్- ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 26వ తేదీన నాలుగో టెస్ట్ మ్యాచ్ ఆరంభం కాబోతోంది. బాక్సింగ్ డే టెస్ట్ ఇది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ దీనికి వేదిక. ఈ కీలక మ్యాచ్ కోసం రెండు జట్లు ముమ్మరంగా కసరత్తు సాగిస్తోన్నాయి. నెట్ ప్రాక్టీస్ చేస్తోన్నాయి. ఇప్పటివరకు ఈ రెండు జట్ల మధ్య మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా.. 1-1తో సమంగా నిలిచాయి. బ్రిస్బేన్‌లో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ సిరీస్ గెలవాలన్నా, డ్రాగా ముగించుకోవాలనుకున్నా బాక్సింగ్ డే గేమ్ అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో దీన్ని ప్రతిష్ఠాత్మంగా తీసుకున్నాయి రెండు జట్లు. "టీమిండియాలో భారీ మార్పులు చేర్పులు? " ఈ మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు బిగ్ బూస్ట్ ఇచ్చే సమాచారాన్ని వెల్లడించింది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. టీమిండయా స్టార్ పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కేరీర్‌లో అత్యుత్తమ టెస్ట్ ర్యాంకింగ్ పాయింట్లను అందుకున్నాడు. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్‌లో మొత్తం 904 పాయింట్లను సాధించాడు బుమ్రా. భారత్‌కు చెందిన ఏ బౌలర్ కూడా ఈ స్థాయిలో టెస్ట్ ర్యాంకింగ్ పాయింట్లను అందుకోలేదు ఒక్క మాజీ స్పిన్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ తప్ప. 2016 సీజన్‌లో 904 పాయింట్లను సాధించాడు అశ్విన్. ఇప్పుడు దానికి సమానంగా నిలిచాడు జస్‌ప్రీత్ బుమ్రా. ఈ సీజన్‌లో 904 పాయింట్లతో అగ్రస్థానాన్ని అందుకున్నాడు. గురువారం ఉదయం మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్స్‌లో ఆస్ట్రేలియాతో ఆరంభం అయ్యే బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శను చేయగలిగితే ఈ పాయింట్లను అధిగమించినట్టవుతుంది బుమ్రాకు. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియంలో డ్రాగా ముగిసిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో 94 పరుగులకు తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో ఒక్కసారిగా 14 పాయింట్లు అతని ఖాతాలో వచ్చి పడ్డాయి. "భారతీయుల్లో పెరుగుతున్న ఆ లోపం" చిరంజీవి లేని భేటీ.. ఎ ఓ టీమిండియా బౌలర్ 900లకు పైగా టెస్ట్ ర్యాంకింగ్ పాయింట్లను అందుకోవడం ఇది రెండోసారి మాత్రమే. 899 పాయింట్లతో రవీంద్ర జడేజా రెండో స్థానంలో ఉన్నాడు. అంతకంటే ముందు కపిల్ దేవ్- 877, అనిల్ కుంబ్లే- 859, వినూ మన్కడ్- 811, సుభాష్ గుప్తే 806 పాయింట్లను అందుకున్నారు.




# బాక్సింగ్ డేలో పంచ్ ఎవరిదో?

వరుణుడి సహకారంతోపాటు లోయరార్డర్ బ్యాటర్లు పోరాటాన్ని ప్రదర్శించడంతో.. గాబా టెస్ట్‌లో భారత జట్టు డ్రాతో గట్టెక్కింది. పింక్ బాల్ మ్యాచ్‌లో ఘోరంగా ఓడిన టీమిండియాకు ఈ ఫలితం ఓదార్పునిచ్చేదే....'బాక్సింగ్ డే'లో పంచ్ ఎవరిదో?నేటి నుంచే నాలుగో టెస్ట్ హ్యాట్రిక్‌పై భారత్ గురి ఉదయం 5 గం. నుంచి స్టార్ నెట్‌వర్క్‌లో..మెల్‌బోర్న్: వరుణుడి సహకారంతోపాటు లోయరార్డర్ బ్యాటర్లు పోరాటాన్ని ప్రదర్శించడంతో.. గాబా టెస్ట్‌లో భారత జట్టు డ్రాతో గట్టెక్కింది. పింక్ బాల్ మ్యాచ్‌లో ఘోరంగా ఓడిన టీమిండియాకు ఈ ఫలితం ఓదార్పునిచ్చేదే. ఐదు టెస్ట్‌ల సిరీస్ 1-1తో సమంగా నిలిచిన నేపథ్యంలో కొంత ఊపిరి పీల్చుకొన్న రోహిత్ సేన.. తమకు అచ్చొచ్చిన మెల్‌బోర్న్‌లో గురువారం నుంచి జరిగే కీలక నాలుగో, 'బాక్సింగ్ డే' టెస్ట్‌లో ఆస్ట్రేలియాతో అమీతుమీకి సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతోపాటు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) ఫైనల్ అవకాశాలు మెరుగవుతాయి. ఒకవేళ ఓడితే డబ్ల్యూటీసీ ఫైనల్ చాన్స్ దాదాపుగా చేజార్చుకొన్నట్టే. టీమిండియా బ్యాటింగ్ ఆందోళనకు గురి చేస్తోంది. ముఖ్యంగా సీనియర్లు రోహిత్, కోహ్లీ వరుస వైఫల్యాలు జట్టును ఇబ్బందుల్లోని నెడుతున్నాయి. ఓపెనర్‌గా



రాహుల్‌ను కొనసాగిస్తుండడంతో.. గత రెండు టెస్టుల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ దారుణంగా విఫలమవుతున్నాడు. పెర్త్‌లో మురిపించిన కోహ్లీ.. ఆ తర్వాతి నాలుగు ఇన్నింగ్స్‌ల్లోనూ పేలవ ప్రదర్శన కనబర్చాడు. ఈ నేపథ్యంలో రోహిత్‌ను మళ్లీ ఓపెనర్‌గా దించి.. రాహుల్‌ను వన్ డౌన్‌లో ఆడించే దిశగా మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే శుభ్‌మన్ గిల్‌ను పక్కనబెట్టి.. ధ్రువ్ జురెల్‌ను తుది జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్‌తోపాటు జడేజా భారీ స్కోర్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మరో స్పిన్నర్ కావాలనుకొంటే ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ స్థానంలో సుందర్‌ను ఆడించొచ్చు. ఎంసీజీలో మెరుగైన రికార్డు ఉన్న కోహ్లీ మెరుపులు మెరిపించాలని అభిమానులు బలంగా కోరుకొంటున్నారు. ఆఫ్ స్టంప్ ఆవల పడిన బంతులను వేటాడి మరీ అవుటవుతున్న విరాట్.. ఆ బలహీనతను అధిగమించేందుకు నెట్స్‌లో తీవ్రంగా సాధన చేశాడు. ఇక, బౌలింగ్ విభాగానికొస్తే బుమ్రాకు మిగతా బౌలర్ల నుంచి తగినంత సహకారం అందడం లేదు. పేస్‌కు సహకరించే పిచ్‌పై సిరాజ్, ఆకాశ్ దీప్ రాణిస్తేనే టీమిండియా విజయావకాశాలు మెరుగుపడతాయి.జట్లు (అంచనా)భారత్: యశస్వీ జైస్వాల్, రోహిత్ శర్మ, రాహుల్, కోహ్లీ, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), గిల్/జురెల్, జడేజా, నితీశ్/సుందర్, ఆకాశ్ దీప్, బుమ్రా, సిరాజ్.ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖవాజా, సామ్ కోన్‌స్టాస్, లబుషేన్, స్మిత్, హెడ్, మార్ష్, క్యారీ (వికెట్ కీపర్), కమిన్స్ (కెప్టెన్), స్టార్క్, లియోన్, బొలాండ్.పిచ్/వాతావరణంమెల్‌బోర్న్ వికెట్ స్వతహాగా పేసర్లకు స్వర్గధామం. పిచ్‌పై పచ్చిక కనిపిస్తుండడంతో ఫాస్ట్ బౌలర్లు చెలరేగే అవకాశం ఉంది. అయితే, గత పర్యటనల్లో రహానె, పుజార సెంచరీలతో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిం చారు. సహజంగా ఇక్కడ టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ చేయడానికే మొగ్గు చూపుతు ంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com